నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

శనివారం అక్టోబర్ 26, 2024

అత్యంత కచ్చితత్వంతో పశుగణన

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

పశు గణన వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో అత్యంత ఖచ్చితత్వంతో పశు గణాంకాల నమోదు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశు గణన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేటి నుంచి నాలుగు నెలల పాటు (28 ఫిబ్రవరి 2015 వరకు) 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నదని,



ఇందుకోసం. జిల్లాలో 58మంది పశుగణనకర్తలు, 24మంది పర్యవేక్ష కులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 13మండలాలు 161 రెవెన్యూ గ్రామాల్లో, 70 మునిసి పల్ వార్డు, పట్టణ ప్రాంతాల్లో పశు గణన జరుగుతుందన్నారు. జిల్లాలోని 1,24,603 మంది రూరల్, 117,982 మంది కార్పొరేషన్, 17,936 మంది మునిసిపాలిటీలలోని కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతా యని ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు గణనకర్తలకు సహకరిస్తూ కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసం వర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బాలకృష్ణ, జిల్లా నోడల్ అధికారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు

నవతెలంగాణ-చెన్నారావుపేట

దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడంతో మతాల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం అవుతుందని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు అన్నారు. మండ లంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆ పార్టీ గ్రామ మహాసభ పరికి మధుకర్, ఏనుగుతల నరేష్,



అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మంతుర్తి ఐలయ్య జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఈసంపల్లి బాబు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మనువాదుల సిద్ధాంతం ప్రకారం మతాల మధ్య రాజకీయ చిచ్చుపెట్టి దేశంలో అశాంతి వుండేలా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రెండు కవల పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకు మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. రాబోయే కాలంలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, మాదాసి యాకూబ్, మండల కమిటీ సభ్యులు మొగులోజు శారద, సభ్యులు చింతకింది వెంకన్న, కుక్కల రాజు, ఎండీ యాకూబ్,, మంకాల సాంబయ్య గుళ్లపల్లి బాబు, కుక్కల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

నిరుపేద ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ పథకం నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు 37 లక్షల4వేల 292 రూపాయల కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చె క్కులను అందజేశారు. అనంతరం



ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పేదలకు అండగా కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలువడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ సాగర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ అంగోత్ అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం బస్తాలు చోరీ

నవతెలంగాణ-రాయపర్తి

ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంట దొంగల పాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన నాగుల సర్వయ్య, కసర బోయిన కుమార్ సాగు చేసి వండించిన వరి ధాన్యాన్ని రాయపర్తి నుండి కొండూరు గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డుపై కుప్పలుగా పోసుకున్నారు. గురువారం కొంత ధాన్యాన్ని కాంటా పెట్టారు.. ధాన్యం బస్తాలను వాహనంలో ఆ చోటు నుండి తరలించారు. సర్వయ్యకు చెందిన 12 బస్తాలు, కుమార్‌కు చెందిన 20 బస్తాలు మిగిలిపోగా వాటిపై పరదాలు కప్పి ఇండ్లకు తిరిగివచ్చారు. శుక్రవారం తెల్లవారుజామున వెళ్లి చూడగా ధాన్యం బస్తాలు కనిపించడం లేదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

పడమర కోటలో ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలా వరంగల్ పడమర కోటలో శుక్రవారం 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమాదామోదర్ యాదవ్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలను నయం చేయ వచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ



ఆయుర్వేదిక చికిత్సపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కాగా ఈఉచిత వైద్య శిబిరంలో సుమారు 300మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ క్యాంపు ఇన్చార్జి డాక్టర్ జగన్మోహన్ చారి వయోవృద్ధుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సదానందం, ప్రొఫెసర్ డాక్టర్ నాగలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ భరత్,, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ స్పందన, డాక్టర్ ఆయేషా, డాక్టర్ అంజలి, భాగ్యలక్ష్మి రమేష్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ క్రాఫ్ సర్వే పరిశీలన

నవతెలంగాణ-చెన్నారావుపేట

డిజిటల్ క్రాఫ్ సర్వేను జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని అనురాధ పరిశీలించారు. శుక్రవారం మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులో మండల వ్యవసాయ అధికారులు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాఫ్ సర్వేను ఆమె పరిశీ లించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న, పత్తి, వరి, మిర్చి పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు



వివరించారు. పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. డిజిటల్ క్రాఫ్ సర్వేను గ్రామాలలో వ్యవసాయ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, ఏఈవోలు తిరుపతి, కళ్యాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిరిపల్లి జీవన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలోని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు సిరిపల్లి జీవన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజీ నుంచి ర్యాలీ గా వెళ్లి తహసిల్దార్ కార్యాలయం ముందు బైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు సిరిపల్లి జీవన్ మాట్లాడుతూ ఐదేండ్లుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ఇలాంటి ఇబ్బందుల్లో విద్య ఎలా



ముందుకు సాగుతుందని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ, అరుణ్, శ్రావన్, జస్వంత్, విఘ్నేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీలోనూ కేంద్రం ప్రైవేట్‌కే పట్టం

వరంగల్ రీజియన్‌కు రెండ్రోజుల్లో చేరనున్న 34బస్సులు

పూర్తికాని ఛార్జింగ్ పాయింట్ల నిర్మాణం

28న ఎలక్ట్రిక్ బస్సు డ్రైవర్ల నియామకం

మరో నెలరోజుల్లో బస్సులు ప్రారంభమయ్యే అవకాశం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ-డ్రైవ్ స్కీం కింద ఈ-బస్సులకు సబ్సిడీ ఇవ్వడానికి రూపొందించిన పథకంలో ఎలక్ట్రానిక్ బస్సులను ప్రభుత్వ రంగ సంస్థలైన టీఎస్ ఆర్టీసి వంటి వాటికి కాకుండా ప్రైవేటు ట్రాన్స్‌పోర్టర్లకు భారీ సబ్సిడీ ఇస్తుంది. దీంతో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.





వరంగల్ ఆర్టీసీ రీజియన్‌కు 84ఎలక్ట్రిక్ బస్సులకు గాను ఇప్పటి వరకు 11బస్సులు చేరాయి. మరో 34బస్సులు కంపెనీ నుండి బయలుదేరాయి. రెండ్రోజుల్లో వరంగల్ 2డిపోకు చేరనున్నాయి.హర్యానా రాష్ట్రంలోని జై భారత్ మారుతీ కంపెనీ (జెబిఎం) సెమీ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ ఎలక్ట్రానిక్ బస్సులను రూపొందించి జేబీఎం కంపెనీ తయారు చేసి పంపిస్తుంది. రెండేళ్లలో కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద 14,028 ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని నిర్ణయించింది. ఇందుకు రూ.4391కోట్లను కేటాయించింది. ఒక్క కిలోవాట్‌కు రూ.10వేల సబ్సిడీని ప్రైవేటు ట్రాన్స్‌పోర్టర్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. జెబీఎం కంపెనీ వరంగల్ ఆర్టీసి రీజియన్‌కు 84బస్సులను పంపించాల్సి వుండగా, ఇప్పటి వరకు 11బస్సులు జిల్లాకు చేరాయి. ఒక్కో బస్సు ధర రూ.2 కోట్ల విలువ వుంటుందని సంబంధిత కంపెనీ అధికారులు చెబుతున్నారు.



ఎలక్ట్రిక్ బస్సుల ప్రత్యేకం...

సూపర్ లగ్జరీ 41సీట్లు, డీలక్స్‌లో 45, ఎక్స్‌ప్రెస్‌లో 55సీట్లు వుంటాయి. బస్సుకు వున్న తలుపులు, లగేజీ తలుపులన్నీ మూసివేస్తేనే బస్సు స్టార్ట్ అయ్యేలా రూపొందించారు. వరంగల్ ఆర్టీసి రీజియన్‌కు వచ్చిన బస్సులన్నీ నాన్ ఏసి బస్సులు కావడం గమనార్హం. జెబిఎం కంపెనీ ప్రతి రీజియన్‌ను ఒక సబ్ కాంట్రాక్టర్‌కు ఇస్తుంది. వరంగల్ రీజియన్‌ను కూడా శ్రీబాలజీ కంపెనీకి ఇచ్చినట్లు సమాచారం. జెబీఎం బస్సు పొడవు 12మీటర్లు వుంటుంది. ఆర్టీసి బస్సుల పొడవు 9-11మీటర్లు మాత్రమే వుంటాయి. ఎలక్ట్రిక్ బస్సులతో శబ్ద కాలుష్యం వుండదు. వాయు కాలుష్యం కూడా వుండదు. దీంతో కేంద్ర ప్రభుత్వం వాతావరణ పరిరక్షణలో భాగంగా ఈ బస్సులను నడపాలని ప్రోత్సహిస్తుంది.

పూర్తికాని ఛార్జింగ్ పాయింట్ల నిర్మాణం

వరంగల్ 2 డిపోలో 21 ఛార్జింగ్ పాయిట్లను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణపు పనులు తొలి దశలోనే వున్నాయి. పనులు పూర్తయ్యేసరికి మరో నెల రోజులు పట్టే అవకాశముంది. డిపోలో 33/11 కెవి కండక్టర్ డిపోలో ఏర్పాటు చేసి ఒక సబ్‌స్టేషన్‌ను నిర్మించాల్సి వుంది. ఈ పనులు సైతం తొలి దశలోనే వున్నాయి. 1.40గంటల పాటు ఛార్జింగ్ చేస్తే 350 కిలోమీటర్ల మేరకు ఎలక్ట్రిక్ బస్సు ప్రయాణిస్తుంది. 50-60 వేగంతో వెళితే ఈ బస్సు 400కిలోమీటర్ల మేరకు ప్రయాణిస్తుంది.

8 మంది జెబిఎం టెక్నీషియన్ల బృందం

వరంగల్ 2డిపోలో జెబిఎం కంపెనీకి చెందిన 8మంది సాంకేతిక నిపుణుల బృందం ఇప్పటికే విధులను నిర్వహిస్తుంది. ఎలక్ట్రిక్ బస్సుల్లో ఎలాంటి మరమ్మతులు వచ్చినా ఈ బృందమే నేరుగా ఆ పనులన్నీ పూర్తి చేస్తుంది. ఆర్టీసి మెకానిక్‌లకు ఈ బస్సుల నిర్వాహణతో ఎలాంటి సంబంధం లేదు. బస్సులు పెరిగే కొద్ది సిబ్బందిని పెంచే అవకాశముంది.

28న ఈ-డ్రైవర్ల నియామకం

వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడపడానికి ఒక వెండర్‌ను నియమించి వారి ద్వారా డ్రైవర్లను నియమించడానికి రంగం సిద్ధం చేశారు. జెబిఎం కంపెనీ నుండి వచ్చిన ఈ-బస్సులను నడపడానికి పలువురు డ్రైవర్లను ఎంపిక చేసి వారికి జెబిఎం సాంకేతిక నిపుణుడు వారం-పది రోజులు శిక్షణ నివ్వనున్నారు. ఈ నెల 28న వరంగల్ 2డిపోలో డ్రైవర్ల నియామకం జరుగనుంది. ఆర్టీసికి చెందిన డ్రైవర్లు ఈ బస్సులను నడుపరు.

ఆర్టీసీ కార్మిక సంఘ నేతల విమర్శలు

కేంద్ర ప్రభుత్వం పిఎం ఈ-డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ బస్సుల పథకానికి సంబంధించి వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ రంగ సంస్థలైన రవాణా కార్పొరేషన్లకు కాకుండా, ప్రైవేటు సంస్థలకు భారీ సబ్సిడీలనిచ్చి ఈ పథకాన్ని వర్తింపచేయడం విమర్శలకు తావిచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ రంగ రవాణా సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.

మరో నెలరోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు

వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పటికే చేరినా, ఛార్జింగ్ పాయింట్లు, సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి కాలేదు. ఈ పనులు పురోగతిలో వున్నాయి. ఈ పనులన్నీ పూర్తయితే నెల రోజుల్లో ఈ బస్సులను ప్రారంభించే అవకాశముంది. హన్మకొండ-హైద్రాబాద్, హన్మకొండ-కరీంనగర్ మార్గాల్లో ఈ బస్సులను నడిపించే అవకాశముందని జెబిఎం కంపెనీ ప్రతినిధి ఒకరు 'నవతెలంగాణ'కు తెలిపారు.

ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ కుట్ర

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, రైతాంగానికి వ్యవసాయపరంగా అవసరమైన ఎరువులు, సామాన్యులకు ఆహార సబ్సిడీలను, ఉపాధిహామీలో కోతలు విధిస్తూ నిరుద్యోగాన్ని పెంచే విధానాలను వేగవంతంగా అమలుపరుస్తూ దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పెరిగేందుకు కారణం అవుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో ఏచూరి సీతారాం నగర్‌లో (పిఎస్ఆర్ గార్డెన్స్‌లో) సీపీఐ(ఎం) ఎనిమిదో మండల మహాసభ గుండు రామస్వామి, కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు గజ్జి నరసయ్య జెండా ఆవిష్కరించారు. ముందుగా అమరవీరుల సంతాపాన్ని ప్రవేశ పెట్టారు. అనంతరం అమరవీరులకు జోహార్లు పలికారు. ఈ సందర్భంగా బండారి రవికుమార్ మాట్లాడుతూ కేంద్రం పలు ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న సుమారు 45లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశ్యారు. దేశ రక్షణలో అత్యంత కీలకంగా ఉండే సైనిక వ్యవస్థను సైతం నీరుగారిచేలా నాలుగేండ్ల సర్వీసు విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారని, మణిపూర్‌లో 16 నెలల అనంతరం 60వేల మంది ప్రజలు శరణార్థ శిబిరాలలో ఆదివాసీలు మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపా, దేశద్రోహం చట్టాల కింద అక్రమంగా నిర్బంధించిన వారిలో స్టాన్ స్వామి జైల్లోనే చనిపోగా ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా లాంటి వారు తీవ్రమైన



అనారోగ్యంతో విడుదలైన కొద్ది కాలానికే ప్రాణాలు కోల్పోయారని, ఇది ప్రభుత్వ అణచివేత విధానం వల్లే జరిగిందని అన్నారు. ప్రశ్నించే మీడియా గొంతు నొక్కి అణిచివేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాను ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చి కేంద్రం నుండి రావాల్సిన నిధులను పథకాలను రాబట్టడానికి పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.సమస్యలపై పోరాటాలు ఉదతంగా చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి మండల నివేదికను ప్రవేశపెట్టారు. మండల అన్ని శాఖలు ప్రజా సంఘాలు నివేదికపై చర్చించి మాట్లాడారు. భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. మహాసభలలో జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, పోద్దిల చిట్టిబాబు, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, నాయకులు సోమ మల్లారెడ్డి, నాగరాజ్, అంబాల మురళి, డాక్టర్ ఐలయ్య, సామా చంద్రారెడ్డి, కందుల రాజేశ్వరి, పిట్టల అరుణ్, జీవన్ 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యం

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

మారుమూల ప్రాంతాల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని జవహర్‌నగర్ వద్ద రామాలయం చుట్టూ రూ.5లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్‌తో కలిసి సీతక్క ప్రారంభించారు. అనంతరం మాడల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాలల్లో విద్యార్థులకు అందుకున్న విద్య గురించి గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు కుర్చీలు, టేబుల్స్, ఫర్నిచర్ సరిపడలేవని, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి గ్రౌండ్ లెవెలింగ్, కాంపౌండ్ వాల్ లేదని ప్రిన్సిపాల్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థను పట్టింపు లేక విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు.జిల్లాలో అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని దోచుకున్న వారిని వదిలిపెట్టం

తెలంగాణ నవంబర్లో కీలక నేతలు లోపలికి వెళ్తారనే మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ల్యాండ్ కబ్జా, ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిని విడిచిపెట్టబోమని, కచ్చితంగా జైలుకు పోవాల్సిందేనని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ చాలా మంది జీవితాలను చిన్నాభిన్నం చేసిందని, రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లను విడిచిపెట్టబోమని అన్నారు. దీపావళికి ముందే టపాసులు పేలుతాయన్నారు.

బాధిత కుటుంబాలకు సీతక్క పరామర్శ

ములుగు పట్టణం పాల్సాబ్‌పల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీకాంత్, దామెర సరోజన లు ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని శుక్రవారం మంత్రి సీతక్క పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన ఊకంటి కిరణ్ అనారోగ్యంతో భాద పడుతుండగా ఆయనను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. సఫాయిగడ్డకు చెందిన ఎంపెల్లి సారయ్య ఇటీవలే మరణించగావారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిల్లర కాంటాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలో కొందరు చిల్లర కాంటాలు నిర్వహిస్తున్నారని, చిల్లర కాంటాలను తక్షణం నిలిపివేయాలని నెక్కొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రావులహరిష్‌రెడ్డి అన్నారు. నెక్కొండ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం మార్కెట్ డైరెక్టర్లతో, మార్కెట్ కార్యదర్శితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చిల్లర వ్యాపారస్తులు మార్కెట్ కమిటీ లైసెన్స్ లేకుండా రైతుల వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయుచున్నారని, కొనుగోల్లు మార్కెట్ కమిటీ చట్టానికి పూర్తి విరుద్ధమన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేయుచున్న చిల్లర వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతు సోదరులు గ్రామాలలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే మధ్యదళారులకు వ్యవసాయ ఉత్పత్తులను అమ్మి మోసపోకూడదని కోరారు.



మార్కెట్ కమిటీ పరిధిలో గ్రామాలలో రైతుల వద్ద వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నా చిల్లర వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల చట్టం1966ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు.

బాల కార్మికులతో పని చేయించడం నేరం

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ-ములుగు

బాలకార్మికులను పనిలో పెట్టుకొని వారితో పని చేయించడం నేరమని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అదేశానుసారంగా శుక్రవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా ములుగు



పట్టణంలో ఉన్న మెకానిక్ కార్‌షెడ్డులు, ట్రాక్టర్ షోరూమ్‌లు, గ్యాస్ ఏజెన్సిస్‌లలో బాలకార్మికులను పనిలో చేర్చుకొవద్దని, వారితో పని చేయించడంనేరమని, బాల కార్మికుల చట్టాలగురించి షాప్ యాజమాన్యం వారికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొనడంతో ఘోరం రోడ్డు ప్రమాదం శుక్రవారం చోటుచేసుకుంది. ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి బ్రిడ్జి వద్ద 163వ జాతీయ రహదారిపై అతివేగంగా ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. వాజేడు మండలం రాంపూర్ ఇసుక క్వారీ నుంచి ఇసుక రవాణా చేస్తున్న లారీ, మరి ఒకటి జగన్నాధపురం వైపు



నుంచి వస్తున్న క్రమంలో చీకుపల్లి బ్రిడ్జి వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో నల్గొండ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ చిట్టి పాక కృష్ణ కాలు విరిగింది. వికారాబాద్ జిల్లా కు చెందిన మరో డ్రైవర్ వడ్డయ్య మురళికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో క్షతగాత్రులను 108లో ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించాలి

అడిషనల్ కలెక్టర్ మహేందర్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పరదర్శకంగా కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ మహేందర్ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం కొనుగోలు చేయడానికి గాను అనుసరించాల్సిన పద్ధతులను కొనుగోలు సిబ్బంది అయినా పిసిసి సెంటర్ ఇంచార్జ్ బుక్ కీపర్‌లతో పాటు ఆదర్శ రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ తరగతులను ఏర్పాటు



చేశారు. ఏటూర్ నాగారం ,కన్నయ్యగూడెం మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలం నుండి రైతులు ఆదర్శ రైతులు రాగా వారిని ఉద్దేశించి అడిషనల్ కలెక్టర్ మహేందర్ మాట్లాడారు. ముఖ్యంగా రైతుల కొనుగోలు వివరాలు, చెల్లింపులకు సంబంధించి ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో తెలుసుకోవాలన్నారు. 8 తేమశాతం గుర్తించడం దొడ్డు రకం, సన్నధాన్యం రకం గుర్తించడం దొడ్డు రకం సన్న రకం దాన్యం ఆన్లైన్లో నమోదు చేయాలనే విధానాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీ బిరాంపతి పౌరసరఫరాల అధికారి ఫైసల్ హుస్సేన్ డి సి ఓ సర్దార్ సింగ్ జీసిసి మేనేజర్ జిల్లా వ్యవసాయ అధికారిని, వ్యవసాయ విస్తరణ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు బుక్ కీపర్‌లు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదర్శ రైతులు పాల్గొన్నారు .

నేడు నెక్కొండలో బస్సుపాస్ మేళా

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ బస్టాండ్ ప్రాంగణంలో నేడు శనివారం దివ్యాంగుల, వికలాంగుల బస్సుపాస్‌లు రెన్యువల్ చేయనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. నర్సంపేట డిపో ఆధ్వర్యంలో బస్సు పాస్ రెన్యువల్ బస్టాండ్ ప్రాంగణంలో క్యాంపు ఉంటుందన్నారు. వికలాంగులు సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటో, యాభై రూపాయలతో రెన్యువల్ చేసుకోవాలని కోరారు. బస్సులో ఉచిత ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

హనుమకొండ

శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ పిలుపు



నవతెలంగాణ-సుబేదారి

నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలి పించాలని ఉపాధ్యాయ ఓటర్ నమోదు వేగవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యద ర్శి సోమశేఖర్ పిలుపునిచ్చారు. మార్చిలో జరగబోయే నల్గొం డ- వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలి పించాలన్నారు. శుక్రవారం హంటర్ రోడ్ లోని టీఎస్ యుటిఎఫ్ భవన్ లో జరిగిన హనుమకొండ జిల్లా ఆఫీస్‌బేరర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొ న్న సోమశేఖర్ మాట్లాడుతూ గత ఐదున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి అనేక ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటం చేసి చేశారని, సుదీర్ఘకాలం తర్వాత జరిగిన బదిలీలు, ప్రమోషన్లు పండిట్ , పి ఈ టి పదోన్నతులు, 11 సంవత్సరాల తర్వాత జరిగిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, కేజీబీవీ ఉపాధ్యాయుల బదిలీలు, ఉపాధ్యాయులకు30శాతం మెరుగైన పిఆర్సి సాధనలో నర్సిరెడ్డి కీలకపాత్ర పోషించారని అన్నారు. ఉపాధ్యాయులంతా ఫారం-19 సమర్పించి తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ అని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన హెల్త్ స్కీమ్ పథకాన్ని ప్రకటించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. గురుకుల పాఠశాలలో కేర్ టేకర్లను నియమించాలని సోమశేఖర్ డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, జిల్లాకు కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, కే శశిధర్ రెడ్డి ,కే మోజెస్, పి చంద్రయ్య, కే సదానందం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైనుకు మరమ్మతులు

నవతెలంగాణ-నడికూడ



మండల కేంద్రంలో 8వ వార్డులో ని పైపులైన్ మట్టితో కూరుకుపోవడం వల్ల తాగునీరు కొరత ఏర్పడడం జ రిగిందని గ్రామస్తులు తెలపడంతో స్పెషల్ ఆఫీసర్ చేతన్‌రెడ్డి వెంటనే స్పం దించి సీడీఎఫ్ నిధుల నుండి పైప్‌లైన్ వేసి తాగునీటిసమస్య లేకుండా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సందీప్, మాజీ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, మాజీ ఉపసర్పంచ్ కిన్నెరమని గొడిశాల రంజిత్‌లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందిన మండలంలోని వంగర గ్రామానికి చెందిన భూనాద్రి లక్ష్మి కుటుంబ సభ్యులకు తెలంగాణ భవన ఇంచార్జ్ రావుల చంద్రశేఖర్‌రెడ్డి తెలంగాణ భవన్‌లో శుక్రవారం బీమాచెక్కు అందజేసినట్లు బీఆర్ఎస్ మండల జాయింట్ సెక్రటరీ కండే సుధాకర్ తెలిపారు. భూనాద్రి లక్ష్మి గతంలో బీఆర్ఎస్ కార్యకర్తగా పనిచేశారు బీఆర్ఎస్ కల్పిస్తున్న ప్రమాద బీమా సొమ్ము రూ.2 లక్షలు పేద కుటుంబాలకు తోడ్పాటు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వకేట్ సోమభరత్, కీర్తి రెడ్డి వాసుదేవరెడ్డి, కండే సుధాకర్ పాల్గొన్నారు.

నేడు బీసీ సంఘాలతో సమావేశం

నవతెలంగాణ-సుబేదారి

నేడు బీసీ సంఘాలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.రామ్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ నవంబర్ 2న జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా శనివారం ఉదయం 10గంటలకు హనుమకొండలోని బీసీ స్టడీ సర్కిల్‌లో బీసీ కులసంఘాలతో ముందస్తు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని కులాలకు సంబంధించినటువంటి ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారికులాల్లో ఉన్నటువంటి సమస్యలు రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్థనలు, సలహాలు ,ఆక్షేపణలు తదితర అంశాలపై చర్చించేందుకు ముందస్తు ఈసమావేశం నిర్వహించడం జరిగింద జిల్లాలోని అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

నేడు దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి

నవతెలంగాణ-సుబేదారి

నేడు దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి గ్రీవెన్స్ నిర్వహిస్తామని మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ హనుమకొండ జిల్లా సంక్షేమాధికారి జయంతి తెలిపారు. కలెక్టరేట్‌లోని గ్రౌండ్‌ఫ్లోర్, రూంనెంబర్‌జి-1లో దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తామని తెలిపారు. దివ్యాంగులు తమ సమస్యలను రాసి దరఖాస్తులను ప్రత్యేక ప్రజావాణిలో సమర్పించాలని డిడబ్ల్యూడిఓ కోరారు. వివరాలకు 7780476796లో సంప్రదించాలన్నారు.

ఐసెట్ పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగలేదు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఐసెట్-2004 పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగలేదని నిజ నిర్ధారణ కోసం ఎలాంటి కమిటీ వేసినా విచారణకు సిద్ధమని ఐసెట్ పరీక్షల కన్వీనర్ ప్రొఫెసర్ నర్సింహాచారిఅన్నారు. శుక్రవారంఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంబీఏ, ఎంకాం ఎంట్రెన్స్ కోసం నిర్వహించే వాటికి 113 సెంటర్లల్లో పరీక్షలు విద్యార్థులకు ఎలాంటి అన్యాయం చేయకుండా పరీక్షలు నిర్వహించామన్నారు. తనపై ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

ద్విచక్ర వాహనదారుడిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా అ జాగ్రత్తగా నడిపి ఓ మహిళా మృతికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పరమేశ్వర తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అగ్రంపహాడ్‌కు చెందిన మంద సునీత (45) గురువారం వరంగల్‌లో కూలీ పనులు చేసుకుని తిరిగి వచ్చే క్రమంలో అదే గ్రామానికి చెందిన పరికి కిషన్ ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తూ తమ బంధువైన సునీతను తీసుకుని అగ్రంపహాడ్‌కు వస్తుండగా సమ్మక్క-సారలక్క గద్దెల వద్దకు చేరుకోగానే కుక్కలు అడ్డం రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వారిద్దరు కింద పడిపోగా సునీత తలకు బలమైన గాయలై రక్తస్రావం జరిగింది. స్థానికులు 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించగా మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతివేగంగా వాహనం నడిపి తమ కుమార్తె మృతికి కారణమైన కిషన్‌పై చర్యలు తీసుకోవాలని మాదాసి మల్లికాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేటి ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ధర్మసాగర్

నేడు శనివారం హనుమకొండ హంటర్ రోడ్డు డీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల మాదిగ ధర్మయుద్ధ మహాసభను విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బుర్రబిక్షపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రిసతీష్ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సంఘం మండల అధ్యక్షులు బొడ్డు శాంతి సాగర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్లక్ష్య ధోరణి విడనాడి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగారపు శ్రీనివాస్, జనులు దినేష్, పుట్టప్రశాంత్, చిలక రాజు, మాచర్ల బాబు, పోలిమారి బాబు, పోలిమారి సతీష్, బాబు, సూరిబాబు, ప్రదీప్, సిద్ధు, తిలక్, బొడ్డు దినేష్, స్వామి, కాజా, పరమేష్‌లు పాల్గొన్నారు.

మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని గోవిందాపూర్ శివారులోని వహీద్ నగర్ దర్గా షరీఫ్‌ను పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ తో కలిసి ఆయన శుక్రవారం రాత్రి జరిగిన జెండా పండుగలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మారపల్లి కట్టయ్య, మాజీ ఎంపిటిసి నిమ్మల రమేష్, కుక్కల బిక్షపతి, సాదు నాగరాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వాణ విధానాన్ని పరిశీలించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో విద్య బోధన, పరీక్షల నిర్వహణ విద్యా సంవత్సరం క్యాలెండర్ ప్రకారమే సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నమని ప్రిన్సిపాల్ జ్యోతి పేర్కొన్నారు. ఈ పరీక్షలు నవంబర్ 13వ తేదీ వరకు నిర్వహించబడతాయని, మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలి : నాయిని

- క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు : కలెక్టర్ ప్రావీణ్య
- అండర్-19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జేఎన్ఎస్‌లో అండర్-19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. డివైఎస్ఓ జి.అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ క్రీడాకాలకు నిలయం వరంగల్ అని, వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించవచ్చు అని తెలిపారు.హనుమకొండ జిల్లాలోని పాఠశాలలో, కళాశాలలో క్రీడల్లో రాణించడం వల్ల లాభాలపై బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల నాయకత్వ లక్షణాలుపెంపొందుతాయని, అలాగే స్నేహపూర్వక వాతావరణం క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ, హనుమకొండ డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 29 వరకు ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అందులో రేపు నిర్వహించబోయే క్రీడాంశాలు కోకో, టైక్వాండో, బాక్సింగ్, చెస్, జిమ్నాస్టిక్స్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ, ఫెన్సింగ్ అథ్లెటిక్స్ మొదలగు క్రీడలు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంనందు నిర్వహించబడునని ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, లేటెస్ట్ బోనఫైడ్, ఎస్ఎస్‌సి మెమో జిరాక్స్ ల పై తప్ప నిసరిగా కాలేజ్ ప్రిన్సిపల్ సంతకం చేయించుకొని ఉదయం 8గంటలకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడి యంలో హాజరుకావాలని సూచించారు.

జూడో క్రీడాంశం ఓ సిటీ స్టేడియంలో నిర్వహించబడుతుందని క్రీడాకారులు రేపు ఉదయం ఉదయం 8గంటలకు జూడోకోచ్ లింగమూర్తిను సంప్రదించాలని సూచించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి జూనియర్ కళాశాల క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన క్రీడా కారులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రేపు ఫిట్ ఇండియా స్వచ్ఛ ఫ్రీడం రన్ 5.0ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ వ రంగల్ డిఐఈఓ గోపాల్‌రావు డాక్టర్ శ్రీధర్, వెంకట్ రెడ్డి, దస్రునాయక్, బరపాటి గోపి, సతీష్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పరిరక్షణ మనందరి బాధ్యత : అదనపుకలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



భవిష్యత్తు తరానికి ఎటువంటి నీటి ఇబ్బందులు తలెత్తకుండా భూగర్భ జలాల పరిరక్షణపై ప్రతీఒక్కరికి బాధ్యత ఉందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భూగర్భజలాలు, నీటి వనరులపై వివిధ శాఖల అధికారు లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ హోటల్, హాస్పిటల్, షాపింగ్ మాల్స్, కమర్షియల్ కాంప్లెక్సు లోనూ నీటిసరఫరాపై నిరంతర నిఘా ఉండేలా చూడాలన్నారు. ప్రతి ఒక్క కర్మాగారాల్లో డిజిటల్‌గా డిజిటల్ ఫ్లోమీటర్ నీళ్ల సరఫరా చేసే అనునిత్యం కార్యకలాపాలు చేసుకునేలా ఉండాలన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం జిఓ 15 మీద తెలంగాణా రాష్ట్ర భూగర్భ నీటి వినియోగ చట్టం ద్వారా ఎప్పటికప్పుడు నిరంతర నిఘా ఉంటుందన్నారు.

జిల్లా భూగర్భ జల అధికారిణి శైలశ్రీ మల్లికదేవి మాట్లాడుతూ ప్రతి నెల భూగర్భ జలశాతంపై పరీక్ష చేసి రాష్ట్రానికి నివేదిక పంపుతున్నామన్నారు. మున్సిపల్ అర్బన్ ప్రాంతాల్లో అనుమతి లేకుండా పనిచేస్తున్న పరిశ్రమలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు, హాస్పిటళ్ళు, అపార్ట్మెంట్లు మొదలగునవి 25వేల లీటర్లు పైబడి ప్రతీ మాసం భుగర్బ జలాల సంగ్రహణ జరిగినచో అట్టి వాటికి తప్పక డిజిటల్ ఫ్లో మీటర్ అమర్చుకోవాలని హెచ్చరించారు. ఎవరికైనా అవసరం ఉంటే వారు నేరుగా gwrms.telangana.gov.in ప్రభుత్వ వెబ్‌సైట్‌లో లేదా భూగర్భ జలాలు ఆఫీసులో అనుమతి తీసుకోవాలని అన్నారు. భూగర్భ జలాలను కలుషితం చేసే అవకాశం ఉన్న పరిశ్రమల విషయంలో, ప్లాంటు ప్రాంగణంలోని సంస్థ ఏటువంటి రీఛార్జ్ చర్యలు చేయవద్దన్నారు. జిఓ 15 ద్వారా అస్తవ్యస్తంగా వున్న భూగర్భ జలాల తోడివేతను రాబోయే కాలా నికి కూడా భూగర్భ జలనియంత్రణ, క్రమబద్దీకరణయ్యేలా చూస్తామన్నారు. ప్రతి భూగర్భ జలాలు రేగులేషన్,మేనేజ్‌మెంట్ ద్వారా ప్రతి బోరేవెల్ (రిగ్) సంస్థ ఎన్ఓసి తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, తహశీల్దార్ భావుసింగ్, పరకాల తహశీల్దార్ వెంకట్ భాస్కర్, విద్యుత్ శాఖ డిప్యూటీ ఈ.ఈ జగదీష్‌బాబు, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్‌రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ అధికారులకు ఉద్యోగాలు ఇవ్వొద్దు : డీవైఎఫ్ఐ

నవ తెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



రైల్వేలో పనిచేసి పదవీవిరమణ పొందిన వారికి మళ్లీ ఉద్యోగాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి అన్నారు. శుక్రవారం డి.తిరుపతి సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, ప్రజా సంఘ నాయకులు జంపాల రమేష్‌లు కాజీపేట రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.దేశవ్యాప్తంగా రైల్వే రంగంలో వివిధ జోన్‌లో ఖాళీగా ఉన్న 25వేల ఉద్యోగాల పోస్టులను భర్తీ చేసేందుకు రైల్వేబోర్డు, 65ఏళ్లలోపు వయసు గల రిటైర్ అయిన ఉద్యోగస్తులకు సూపర్ వైజర్స్, ట్రాక్‌మెన్‌లుగా తీసుకోవాలనుకోవడం, వారికి సర్వీసులో చివరిసారి తీసుకున్న జీతంతో సమానం జీతం, ట్రావెల్స్ అలవెన్స్, అధికారిక టూర్ల ప్రయోజనాలు కల్పించడం, అవసరాన్నిబట్టి పదవి కాలాన్ని పెంచడం వంటి నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదనిన్నారు.

దేశంలో చాలామంది నిరుద్యోగులు ఉద్యోగం లేక చాలా ఇబ్బందులు పడుతుంటే, వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం, ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన వాళ్లకు మళ్ళీ ఉద్యోగాలు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. రైల్వే రంగంలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వని ప్రభుత్వం ఇప్పటికీ రైల్వేలో రిక్రూట్మెంట్ బ్యాన్‌చేసిన బీజేపీ ప్రభుత్వం ఖాళీగా ఉన్న 25వేల ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం రిటైర్డ్ వాళ్లకు అవకాశం కల్పించడం అంటే నిరుద్యోగులను మోసం చేసినట్లే అవుతుందన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించి రైల్వేలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని తిరుపతి డిమాండ్ చేశారు.

ఎస్‌వీఎస్ గ్రూప్ సంస్థలో 'గ్లోబల్ లీడర్ మీట్' కార్యక్రమం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ నగరం బీమారంలో ప్రముఖ విద్యాసంస్థలైన ఎస్ వి ఎస్ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్-అటోనోమస్ లో గ్లోబల్ లీడర్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నెక్స్ట్ స్టెప్ సంస్థ ఆధ్వర్యంలో కళాశాలల చైర్మన్ డాక్టర్ ఇ.తిరుమల్‌రావుప్రారంభించారు. ఇందులో వివిధ దేశాలకు చెందిన పలు యూనివర్సిటీల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు ఇంజినీరింగ్, ఎంబీఏ, ఫార్మసీల విద్యార్థులు వారి సందేహాలను యూనివర్సిటీ ప్రతినిధులను అడిగి నివృత్తి చేసుకున్నారు. మన వరంగల్ పట్టణంలో ఈ కార్యక్రమం జరగడం శుభసూచకం అని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పై చదువులకి విదేశాలకు వెళ్ళడం కోసం బాటలు వేసుకోవాలని డాక్టర్ ఇ.తిరుమల్‌రావు సూచించారు. అనంతరం నెక్స్ట్‌స్టెప్ మేనేజింగ్ డైరెక్టర్ నిషితరావు విద్యార్థులకి పై చదువులకి అవసరమైన పలు సూచనలు రుణసౌకర్యం వివరాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీకాంత్, రీజినల్ మేనేజర్ సౌత్ ఇండియా వెల్ స్ప్రింగ్, అనూషగుప్త మార్కెటింగ్ మేనేజర్ డీమాంట్ ఫోర్డ్, యూఎస్ఏ శశిధర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ , అవిలా యూనివర్సిటీ, జ్యోత్స్న సీనియర్ మేనేజర్ కవంట్రీ యూనివర్సిటీ యూక్ , శైల ఈస్టన్ యూనివర్సిటీ , విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సఖి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన సఖి వన్ స్టాప్ కేంద్రాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని లీగల్ కౌన్సిలర్ ఏ. శ్రీదేవి, కేస్ వర్కర్ వినీల అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ మాధవి అధ్య క్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడారు. సఖి కేంద్రం ముఖ్య ఉద్దేశాలను వివరించారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశుదివ్యాంగుల వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రం నిర్వహించ బడుతుందని తెలిపారు. కౌన్సిలింగ్, వైద్య, పోలీసు, న్యాయ సహాయాలతో పాటు, తాత్కాలిక వసతి అందించబడుతుందని అన్నారు.

ప్రతి మహిళ చట్టాలపై అవగాహన ఉండాలని, గృహహింస, లైంగిక వేధింపులు, అత్యాచారాల నుండి రక్షణ పొందడానికి సఖిసెంటర్ పనిచేస్తుందని అన్నారు. అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 181, 0870 - 2452112 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్ర, చైతన్య, భానుశ్రీ, శశి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్‌సీసీ అనుమతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభించడానికి అనుమతి లభించిందని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. 2024 -2025 విద్యా సంవత్సరానికి గాను అనుమతి లభించడం హర్షించదగ్గ పరిణామని పేర్కొన్నారు.

ఊరుగొండలో ఉపాధి హామీ గ్రామసభ

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఊరుగొండ, కోగిలవాయి గ్రామాలలో ఉపాధిహామీ గ్రామ సభలను నిర్వహించారు. 2025 26 సంవత్సరంలో నిర్వహించబడే ఆర్థిక సంవత్సరానికి సరిపడా పనులను ఆయా గ్రామసభల ద్వారా గుర్తించి పనులను నిర్వహించేటట్లు ప్రణాళిక పరమైన నిర్ణయాలను గ్రామసభల ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శారదా, ఈసీ రాజేష్, ఎఫ్ఏలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పోలీస్ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా హెచ్చరించారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లో నెలవారి నేరసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీ, ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశం ముందుగా పోలీస్ కమిషనర్ పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్,కేసుల దర్యాప్తు స్థితిగతులపై పోలీస్ కమిషనర్ సంబంధించిన పోలీస్ స్టేషన్ అడిగితెలుసు కున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తూ సమాచారం వుండాలని, సోషల్ మీడియాలో ప్రచారమయ్యే కథనలపై అధికారులు దృష్టి సారించాలని, అలాగే వదంతులు వ్యాప్తి చేసే వ్యక్తులు, సంస్థలపై కన్నేసి ఉంచాలని అధికారులకు సూచించారు. శాంతి భద్రత అంశంపై మాట్లాడుతూ నేరాల నియంత్రణకై ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిరంతరంపెట్రోలింగ్ నిర్వహించాలని ముఖ్యంగా రాత్రి సమయాల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులతో పాటు, సిపి కార్యాలయం ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ తగుచర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్, యాంటీ డ్రగ్స్ విభాగానికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈసమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్రనాయక్ అదనపు డీసీపీ రవి, ఏసీపీ, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐ పాల్గొన్నారు.

రైల్వే బైపాస్ మాకు వద్దంటూ నిరసన ర్యాలీ

నవతెలంగాణ-ధర్మసాగర్



రైల్వే బైపాస్ మాకువద్దంటూ ప్లే కార్డులతో చిన్న సన్నకారు రైతులు నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో శుక్రవారం గిద్దే నరసింహారెడ్డి మిల్లు వద్దనుండి బస్టాండ్ ఆవరణ వరకు ప్రధాన రహదారి పై పెద్దఎత్తున ప్లే కార్డులతో రైల్వే బైపాస్ వద్దంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్కల్ నుండి హసన్ పర్తి వరకు రైల్వే బై-పాస్ లైన్ కొత్తగా ప్రతిపాదించిన విషయంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం నుండి రైల్వే బై-పాస్ లైన్ రావడం గ్రామం స్మశాన వాటిక లాగా మారే గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటగా ఓఆర్ఆర్ రోడ్డు పక్క నుండి ఉన్న ప్రతిపాదనను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి, మరి గ్రామం మధ్య నుండి తీసుకుపోవడం సరి కాదన్నారు. పచ్చని పంట పొలాలతో నిండి ఉన్న ప్రాంతాన్ని స్మశానంగా మార్చే ఈ బైపాస్ రైల్వేమార్గం నిర్మించడంపై పునరాలోచన చేయాలని ప్రభుత్వానికి ఈ నిరసనగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గుర్రపు ప్రసాద్, రేమిడి మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, దుర్గయ్య కొలిపాక రమేష్, చిన్న సన్నకారు రైతులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ రూపకల్పనలో రోబోటిక్స్ పాత్ర కీలకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



భవిష్యత్ ను రూపొందించడంలో రోబోటిక్స్ పాత్ర కీలకం అని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు.వరంగల్ కిట్స్ లో సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, రీసెర్చ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సి-ఐ స్క్వేర్ ఆర్‌ఈ), వరంగల్ కిట్స్ ఫౌండర్స్ ల్యాబ్, టెక్కీబోట్ సహకారంతో ఐఓటి, రోబోటిక్స్‌పై రెండు రోజుల వర్క్‌షాప్ జరిగింది. రోబోటిక్స్ వర్క్‌షాప్‌లో విద్యార్థులు కదిలే నాలుగుచక్రాల బండిని నిర్మించడంలో పనిచేశారు, ఇది అల్ట్రాసోనిక్ సెన్సార్‌తో అడ్డంకులను గుర్తించి, బ్లూటూత్ ఆధారిత ఫోన్ కంట్రోలింగ్ సిస్టమ్‌నుఉపయోగించి దాని కదలికను నియంత్రిస్తుంది, సెషన్ ముగింపులో విద్యార్థులు ఒకరికొకరు పరీక్షల మధ్య స్నేహపూర్వక పోటీలో నిమగ్నమయ్యారు. నాలుగు చక్రాల బండ్ల సామర్థ్యం, ఖచ్చితత్వం, వేగం. చరణ్ తేజ్ ప్రస్తుతం ప్రథమ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (ఐఓటి) చదువుతున్నాడు. ఈ కార్యక్రమంలో ఐ స్క్వేర్ ఆర్‌ఈ హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ కె రాజ నరేందర్‌రెడ్డి, డాక్టర్ రాజు రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్,పిఆర్ఓ, డా. డి. ప్రభాకరాచారి, సాయిల్ విద్యార్థి ప్రతినిధులు, అధ్యక్షురాలు రిధిమా, కిట్స్ కళాశాలలోని 9 విభాగాలకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్‌కు గంగిళ్ళ మధుసూదన్ రెడ్డి, గోలి వెంకట రంగారెడ్డిలు శుక్రవారం మైక్‌సెట్‌ను బహూకరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం సంపత్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ప్రకాష్, నేదునూరు సునీల్, కోడం బిక్షపతి,భాషబోయిన రాజన్ బాబు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామయ్య దర్శనానికి రుసుం తీసుకోవద్దు

నవతెలంగాణ-ఆత్మకూరు

భద్రాచలంలోని శ్రీరాముని దర్శనానికి భక్తుల నుండి రుసుము తీసుకోవద్దని అందరికీ ఒకే విధమైన దర్శనం కల్పించాలని అఖిలభారత హనుమాను ప్రచారకులు గాదెపాక రాములు స్వామి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పలు దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో గోదావరి కరకట్ట ఎత్తు పెంచి 60 సంవత్సరాలు దాటిన భక్తులకు లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. దళిత పూజారులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో రేవూరి జైపాల్ రెడ్డి, కట్కూరి కష్టారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కమిటీ ఫోరం అధ్యక్షునిగా సంపత్

నవతెలంగాణ-కమలాపూర్

కమలాపూర్ మండలంలో రాష్ట్రంకోసం తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించినందుకు తెలంగాణ ఉద్యమ కమిటీ ఫోరం మండల అధ్యక్షుడిగా మౌటం సంపత్‌ను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు శ్రీమ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కమలాపూర్ మండలానికి చెందిన సంపత్ ఉద్యమ సమయంలో జేఏసీ నాయకుడిగా ఉండి చురుకైన పాత్ర పోషించినందుకు మౌటం సంపత్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, మండలానికి చెం దిన రాష్ట్ర కో-కన్వీనర్ మోకిడ ప్రసాద్, ఉద్యమకారులకు చేదోడు వాదోడు గా ఉంటానని తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో 135 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లా డుతూ విద్యార్థులు చదువులో రాణించి బంగారు భవిష్యత్తును ఏర్పరుచు కో వాలని సూచించారు. తెలంగాణ ఆల్ పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్ జిల్లా అ సోసియేషన్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు బరిగెల సుదర్శన్ టై, బెల్టులు అందజే సినట్టు తెలిపారు. అనంతరం ఇటీవల ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన ఉ ప్పలయ్యకు అసోసియేషన్ బాధ్యులు, ఉపాధ్యాయులు శాలువాలతో స న్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. చోటేమియా, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసు సతీష్ కుమార్, రిటైర్డ్ ఉపాధ్యా యులు పుప్పాల రామారావు, ఉపాధ్యాయులు కుమారస్వామి,దేవేంద్ర, జలేందర్, శ్రీధర్, చంద్రమౌళి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

రేగుల గుడెం యాదవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ అఖిల భారత యాదవ సంఘం మహా సభ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా ఎ న్నికైంది. గ్రామశాఖ గౌరవ అధ్యక్షులు గడ్డం కొమురయ్య యాదవ్, అధ్యక్షు లుగా ఎల్లవేనా రవి యాదవ్, ఉపాధ్యక్షుడుగా కటావేనా శివ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా: ఎల్లవేనా మహేష్ యాదవ్, కార్యదర్శిగా :మొగిలి శ్రీధర్ యాదవ్, కోశాధికారి:మొగిలి సంపత్ యాదవ్,కార్యవర్గ సభ్యులుగా ఎల్లవేనా మల్లయ్య యాదవ్, నాన్నవేనా మల్లేష్ యాదవ్, మొగిలి గట్టయ్య యాదవ్, మొగిలి రమేష్ యాదవ్, నానావేనా పర్వతాలు యాదవ్, ప్రకాష్ యాదవ్ ఎల్లవేనా రాజయ్య యాదవ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డివి జన్ కార్యదర్శి బోయిని రాజన్న యాదవ్, కాటారం మండల అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య యాదవ్, కొడారి చిన్నమల్లయ్య యాదవ్ యువజన నాయకులు మొగిలి, రాజ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

రెండేండ్లుగా 'జాతీయ గీతాలాపన'

జిల్లాకే ఆదర్శంగా నిలిచిన చెల్పూర్ గ్రామస్తులు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామంలో జాతీయ రహదారిపై జాతీయ భావం పెంపొందించేందుకు జాతీయ గీతాలాపన కార్యక్రమం గత రెండేళ్లగా ప్రతి రోజు చెల్పూర్ గ్రామస్తులు ప్రతిజ్ఞ చేస్తుంటారు. శ్రీ శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 24, 2022న ప్రారంభమైన సామూహిక గీతాలాపన కార్యక్రమం ప్రతిరోజూ చెల్పూర్ గాంధీ జంక్షన్ లో కొన సాగు తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది. నేటి యువతరానికి క్రమశిక్షణ లోపిం చింది. యువత డ్రగ్స్, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా,నేటి బాలలే రేపటి పౌరుల్లా ఎదగాలంటే ఈ జాతీయ గీతాలాపన ఎంతో ఉపయో గపడుతుందని, యువత ను ఉత్తములుగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉం దంటున్నారు. ఆ గ్రామస్తులు చెల్పూర్ గాంధీ జంక్షన్‌లో నిత్య జాతీయ గీతా లాపన చేయడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తి జిల్లా అంతా వి స్తరించి ఆచరణలోని రావాలని గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో పొనగంటి మలహాల్ రావు, కొత్త వెంకన్న, ఐతే రమేష్,శ్రీనివాస్, రఘు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ ఇంతియాజుద్దీన్‌కు సన్మానం

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండల పోలీస్ స్టేషన్‌లో మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఇంతియాజుద్దీన్ ఇటీవల వరంగల్ సీబీడీకి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో టేకుమట్ల మండల ఎస్సై గోగికారి ప్రసాద్ తన సి బ్బందితో కలిసి ఏఎస్ఐ సత్కరించి వీడ్కోలు సమావేశం పలికారు. అనంత రం ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ... మూడు సంవత్సరాలుగా నిజాయితీగా నిబద్ధతతో విధులు నిర్వహించిన ఏఎస్ఐ ఇంతియాజుద్దీన్ సేవలను మ రువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ అమరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ మహేందర్, లవ కుమార్, పోలోజు మహిళా కానిస్టేబుల్స్ లతాగౌడ్, స్వప్నయాదవ్, హెూంగార్డు దేవేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-గణపురం



విద్యార్థులు చదువుతోపాటు కళలు, క్రీడా రంగాలలో రాణించాలని ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన కళా ఉత్సవం -2024 పోటీలలో గణపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జగ దీశ్వర్ డ్రాయింగ్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా, మరో విద్యార్థి షారూఖ్ ఎస్‌జీఎఫ్ అండర్-17 వాలీబాల్ విభాగంలో ఉమ్మడి జిల్లాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా ర్థులను సన్మానించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో జరగ బోయే పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ చూపి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు సాధించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు కోసరి సరిత, డ్రాయింగ్(పీటీఐ) తంగెళ్లపెల్లి వెంకటేశ్వర్లును సన్మానించి, అభినం దించారు. అనంతరం విద్యార్థుల ప్రయాణ ఖర్చులకు ఆర్థిక సాయాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటేమియా, హెచ్ఎంలు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శకీరా బేగం, తదితరులు ఉన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని బంగ్లాపల్లె గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఇటీవల నిర్వహించిన డిఎస్సి పరీక్షలో మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికైన శ్రీపురపు శ్రీధర్, బొల్లం సుమన్, క్యాతరాజు రవికుమార్ లను బంగ్లాపల్లె గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. ఒకే గ్రామం నుండి ముగ్గురు నూతన ఉపాధ్యాయులుగా అర్హత సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. అన్ని వ త్తుల్లో కంటే ఉపాధ్యాయ వ త్తి పవిత్రమైనదని కష్ట పడి కాకుండా ఇష్ట పడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులను సరైన మార్గంలో నడిపించేవాడు ఉపాధ్యాయుడు మాత్రమేనన్నారు. నూతనంగా ఉపాధ్యాయులుగా అర్హత సాధించిన వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, శాంత, శిరీష,ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజిత, గ్రామస్తులు రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, రఫీ, మలహల్ రావు, భాస్కర్, వీరస్వామి, ఓదెలు, చందు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ పైప్ లైన్‌కు మరమ్మతులు

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని కొత్తపల్లి సమీపంలో వడ్ల కాలనీ క్వాటర్స్ సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజై నీరు వృధాగా పోతుండగా 'లీకేజీలతో మిషన్ భగీరథ నీరు వృథా.. పట్టించుకోని అధికారులు' అనే వార్త నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైంది. అదేరోజు శుక్రవారం అధికారులు స్పందించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టారు.

మతోన్మాద బీజేపీ విధానాలను తిప్పికొట్టాలి

- సీపీఐ(ఎం) 3వ మండల మహా సభలో

పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-గణపురం

బీజేపీ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, దేశాభివృద్ధికి ప్రజా ప్రయోజనాలకు తీరని నష్టం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శుక్రవారం గణపురం మండలం మూడో మహా సభ చెల్పూరులో పార్టీ మహాసభలు జరిగాయి. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంగం ప్రీతి జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీ మండల 3వ మహాసభలకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి బందు సాయిలు హాజరై మాట్లాడారు. బీజేపీ మ తోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజా ప్ర యోజనాలకు దేశ అభివృద్ధికి తీరని నష్టం చేస్తుందని తెలి



పారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళితులు ఆదివాసులు కార్మికులు పేద ప్రజలపై అమానుషమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రేరేపిస్తుందని అన్నారు. బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు. బీజేపీ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. యూపీఏ-2 గవర్నమెంట్ లో పార్టీ కృషితో అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చి అనేక కు టుంబాలకు పట్టాలు రావడానికి కారణమైందని అన్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా పల్లె నుంచి పట్టణానికి వలసలు వెళుతుండగా పనిగ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేదల ఆకలిని తీర్చిందని అన్నారు. అటువంటి చట్టాన్ని బడ్జెట్‌లో కోతలు విధిస్తూ బిజెపి పేద ప్రజల కడుపు కొడు తుందని మండిపడ్డారు. ప్రభుత్వంలో ప్రభుత్వాధికారులలో జవాబుదారితనాన్ని పెంచడానికి అవినీతి అక్రమాలను జర గకుండా నిరోధించడానికి సమాచార హక్కు చట్టం తీసు కొచ్చిన ఘనత తమ పార్టీదని అన్నారు. మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత, ఒకే దేశం ఒకే ఎన్నిక పెట్టడం ద్వారా ప్రజలకు నష్టం, ధరలను తగ్గించే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదన్నారు. నియంత్రణ శక్తి కేంద్ర ప్రభుత్వం కాడ లేదు, రోజురోజుకు దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద మైనార్టీల మీద దాడులు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇంకా ప్రోత్స హించటం వల్ల అశాంతి దేశంలో పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరా టాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కమి టీ సభ్యులు గుర్రం దేవేందర్ పార్టీ మహాసభలను ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మం డల కార్యదర్శి చెన్నూరి రమేష్, పార్టీ మండల నాయకులు ఆకుల రవి, బ్రహ్మాచారి, రమా, పి శ్రీదేవి, అనూష, సుశీల, అడప విజయ, ఎం సదయ్య, ప్రతినిధులు పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతాన్ని పోడు చేస్తే కఠిన చర్యలు

- జిల్లా అటవీశాఖ అధికారి వసంత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రభుత్వ అటవీ ప్రాంతాన్ని పోడు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అటవీ శాఖ అధికారి వసంత తెలిపారు. శనివారం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో విలే కరులతో జిల్లా అటవీ శాఖ అధికారి మాట్లాడారు. భూపాలపల్లి మండలం ఆము దాలపల్లి అటవీ ప్రాంతంలో గురువారం రాత్రి అటవీ ప్రాంతాన్ని పోడు చేస్తున్నా రనే సమాచారంతో అటవీశాఖ భూపాలపల్లి రేంజ్ అధికారి నరేష్ సిబ్బందితో కలిసి పోడు చేసే సంఘటన స్థలానికి వెళ్లారు. చెల్పూర్ బేస్ క్యాంప్ సిబ్బంది సురేష్ పై దుండగులు కర్రలతో దాడి చేయగా తీవ్రగాయాలయ్యాయి. కాగా భూ పాలపల్లి ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అటవీ ప్రాంతంలో మూడు ట్రాక్ట ర్లను సీజ్ చేసి అటవీ శాఖ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి వసంత తెలిపారు. పోడు చేసేది వరని, దాడికి పాల్పడింది ఎవరనే విషయంపై సిబ్బంది విచారణ చేస్తున్నారని అన్నారు. ఘటన స్థలంలోనే ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని, మిగిలిన వారిని గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ తనిఖీ

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆస్పత్రికి ప్రతిరోజు ఓపీ సేవల రిజిస్టర్‌ను పరిశీలించారు. రోగు ల రక్త నమూనాల సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్ఓ తో పాటు ఎన్‌హెచ్ఎస్ఆర్‌సి టీం సభ్యులు ఆస్పత్రి మౌలిక వసతులు సదుపా యాలను పరిశీలించారు. పలు సమస్యలను డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, డాక్టర్ అనూష, డాక్టర్ శ్రీదేవి, భాస్య నాయక్, మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి సమగ్ర సమాచారం ఇవ్వాలి

- మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కుమారస్వామి

నవతెలంగాణ-గణపురం

గ్రామాలలో పశు గణన నిర్వహణకు వచ్చే సిబ్బందికి పూర్తి సమగ్ర సమాచారం అందించాలని జిల్లా పశు వైద్యాధికారి స్థానిక మండల ప్రత్యేక అధికారి కుమార స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని బుద్ధారం గ్రామంలో బుద్ధా రం గ్రామంలో పశు గణన గోడపత్రికను ఆవిష్కరించి అఖిల భారత పశు,ఇతర జంతువుల గణన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈసందర్భ:గా వారు మాట్లాడుతూ మేత, పాలు, పాల ఉత్పత్తుల నాణ్యతతో పాటు స్వయం ఉ పాధి కోసం పాల ఉత్పత్తి సంఘాలను ప్రోత్సహించడం,పశువుల అభివ ద్ధికి ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. సమాచార సేకరణదారులు ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సమగ్ర సమాచారం సేకరిస్తారని, గణన ప్రక్రియలో గేదెలు, ఆవులు, గొర్రెలు,మేకలు, బాతులు,కోళ్లు,వీధి కుక్కలు మొదలగు వాటి సంఖ్య సేకరిస్తారని వివరించారు.సేకరించిన సమాచారం ఎప్పటికప్పుడు పశు గణన యాప్‌లో నిక్షిప్తం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవ ర్ధకశాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి, సహాయ సంచాలకులు డాక్టర్ గోపాల కృష్ణ, మూర్తి, పంచాయతీ కార్యదర్శి సాయిని రమేష్, పశు వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు విడిదినేని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అగమ్య గోచరంగా ఆశ్రమ పాఠశాల

- మండల స్పెషల్ అధికారి అవినాష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అగమ్య గోచరంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో గిరిజన ఆశ్రమ పాఠ శాల ఉందని మండల స్పెషల్ అధికారి ఆర్, అవినాష్ అసంత ప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం మండల ఎంపీడీఓ శ్యామ్ ప్రసాద్‌తో కలిసి వసతి గృహాన్ని ఆకస్మి కంగా తనిఖీ నిర్వహించారు. హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం విధుల కు డుమ్మా కొట్టడంపై ఆరా తీశారు. విద్యార్థుల చదువు, ఆరోగ్య పరిస్థితులపై ఎ ప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని అన్నారు. అశ్రద్ధ వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విక్రమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి చెలకల రాజుయాదవ్ పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి పురస్కారానికి జిల్లావాసి సయ్యద్ రహీం భాష ఎంపిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి పురస్కారానికి జిల్లావాసి రహీం భాష ఎన్నిక సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతిని పురస్కరించుకొని హెూప్ స్వచ్ఛంద సేవ సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ వారు రహీం భాష గత పది సంవత్సరాల నుండి సమాజానికి దోహదపడేలా మొక్కలు నాటుతుఅన్నరు. నా ఇండ్ల లోకి వస్తున్న పాములను పడుతూ మొబైల్ పంచర్ సేవను అందిస్తు పర్యావరణ విభాగంలో అనేక సేవలందించారు. ఆయన సేవలను గుర్తించి ఈనెల 27 సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి పురస్కారాలను హైదరాబాదులోని చిక్కడపల్లి కళావేదికలో సయ్యద్ రహీం భాష దంపతులను అవార్డుతో సత్కరిం చనున్నారు.

సమగ్ర సమాచారాన్ని అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

పశు, ఇతర జంతువుల గణన నిర్వహణకు వచ్చే సిబ్బందికి సమగ్ర సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శు క్రవారం క్యాంపు కార్యాలయంలో పశుగణన గోడ పత్రికను ఆవిష్కరించి 21వ అఖిల భారత పశ, ఇతర జంతువుల గణన కార్యక్రమాన్ని అధికారి కంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అఖిల భారత పశుగణన ముఖ్య ఉద్దేశ్యం మేత, పాలు, పాల ఉత్పత్తుల నాణ్యతతో పాటు స్వయం ఉపాధి కోసం పాల ఉత్పత్తి సంఘాలను ప్రోత్సహించడం, పశువుల అభివృద్ధికి ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. సమాచార సేకరణ దారులు ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సమగ్ర సమాచారం సేకరిస్తారని అన్నారు. ఈ గణన ప్రక్రియలో గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, బాతులు, కోళు ,, వీధి కుక్కలు మొదలగు వాటి సంఖ్య సేకరిస్తారని అన్నారు. ఈ గణన ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా చేపడతారని తెలిపారు. జిల్లాలో గణన సేకరణలో 56 మంది సిబ్బంది, 11 మంది సూపర్ వైజర్లు, ఒక నోడల్ అధికారి పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాలోని 253 గ్రామాల్లో గణ న కార్యక్రమాలు జరుగుతాయని, ఇంటింటికి వచ్చే సిబ్బందికి పశువులు ఇ తర జంతువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశుగణ రంగ అభివృద్ధిలో పథకాల రూపకల్పనకు సహకరించాలని సూచించారు. సేకరిం చిన సమాచారం ఎప్పటికప్పుడు పశుగణన యాప్‌లో నిక్షిప్తం చేస్తారని పేర్కొన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం 25.10.2024 నుండి 28.2.2025 వరకు జరగనుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి, సహాయ సంచాలకులు డా గోపాలకృష్ణ మూర్తి, వెంకన్న, పశు వైద్యులు ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో డ్రైడే కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

అంబటిపల్లి పీహెచ్‌సీ పరిధి మహాదేవపూర్, పలిమెల మండలాల్లోని ఐదు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల పరిధి గ్రామాలలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లల్లో ఉన్న నీటి గోళాలు, డ్రమ్ములు కుండలు వివిధ వంట పాత్రలు శుభ్రంగా కడిగి ఆరబెట్టి నీళ్ల నింపుకోవాలని గ్రామస్తులకు సూచనలు ఇచ్చారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలి. సర్వాయిపేట గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి గ్రామంలోని జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలు సేకరించి ఆర్‌డిటి రాపిడ్ డైగ్నొస్టిక్ టెస్ట్ పరీక్ష వచ్చే పరీక్షలను చేసి వారి ఫలితాలను గుర్తించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అయోడైజ్డ్ ఉప్పును మాత్రమే వాడాలి అన్నారు. మత్తు పదార్థాలు సేవించొద్దని, టీబీ క్యాన్సర్ లాంటివి వచ్చే ప్రమాదం ఉందని అవగాహన కల్పింఆచరు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరో గ్య కేంద్రం హెచ్ఈఓ సోనాలి, సూపర్వైజర్ మసుకలి హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలో, ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.



కాళేశ్వరం హరిత మేనేజర్ సురేష్‌కు అవార్డు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర టూరిజంశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల్లో భాగంగా కాళేశ్వరం హరిత హెూటల్ మేనేజర్ జక్కం సురేష్ ఎక్సలెంట్ అవార్డు అందు కున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనుపర్చినందుకుగాను హైద రాబాదులోని హరిత టూరిజం భవన్ హెడ్ ఆఫీసులో రాష్ట్ర టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ ప్రకాష్ రెడ్డి శుక్రవారం ఎక్సెలెంట్ అవార్డును,ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అవార్డు అందుకున్న ఆయనను పలువురు అభినందించారు.



పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజుకుమార్

నవతెలంగాణ-మహదేవపూర్

పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజుకుమర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మహదేవపూర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహదేవపూర్ తాసిల్దార్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ప్రయివేటు యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. సమస్యను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు రఘు, సందేశ్, అదే విధంగా గర్ల్స్ కమిటీ సభ్యులు ఆయేషా, సౌమ్య తదితరులు పాల్గొన్నారు



ఆనవాయితీని విస్మరించిన యాజమాన్యం

సీఐటీయూ నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి యాజమాన్యం ప్రతి సంవత్సరం దీపావళి బోనస్ చిట్టీలు, స్వీట్ బాక్స్ పంచె ఆనవాయితీని మరిచిందని, ఇది సరైన వైఖరి కాదని సింగరేణి కాల రీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్సీఈయు-సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆరోపించారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికె-8 గని కార్మికులను కలిసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 100శాతం ఉత్పత్తి సాధించిన సింగరేణి యాజమాన్యం ఉత్పత్తికి కారణమైన కార్మికుల పట్ల చిన్న చూపు తగదని హెచ్చరించారు. లాభాల వాటా దీపావళి బోనస్ గురించి ఇచ్చే చిట్టీలలో ఆ సంవత్సరం కార్మికులు ఎన్ని మస్టర్లు అండర్ గ్రౌండ్, సర్ఫేస్‌లో చేశారనే విషయం తెలిసే అవకాశం ఉన్నదని వివరించారు. కార్మికుల సాధించిన ఉత్పత్తి, జాతీయ సంఘాలు ఒప్పందాల మూలంగా వచ్చిన దీపావళి బోనస్‌ను కూడా యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం అంటూ, సడన్‌గా సర్క్యులర్ జారీ చేసి కార్మికుల ఎకౌంట్‌లో జమ చేస్తున్నదని విమర్శించారు. 100శాతం ఉత్పత్తి సాధించినందుకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతగా తీసుకొని కార్మికులందరికీ దీపావళి కానుకగా స్వీట్ బాక్సులు ఇప్పించాలని అన్నారు. గతంలో కొన్ని యూనియన్లు యాజమాన్యంతో మాట్లాడమని సానుకూలత వ్యక్తం చేసిందని చెప్పిన నాయకులు ఇప్పుడు స్వీట్ బాక్స్ పై స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, నారాయణ, ప్రసాద్, మల్లయ్య, రజిని తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీ

నవతెలంగాణ-చిట్యాల

అనారోగ్యంతో బాధపడి ప్రయివేటు అస్పటల్ లో మెరుగైన వైద్యం చేయించుకున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ అన్నారు. భూపాల్ పల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఆదేశానుసారం శుక్రవారం మండలంలోని వెంకట రావుపల్లి, చింతకుంట రామయ్య పల్లి గ్రామాలకు చెందిన చిలుకల ఐలుకొంరు, ఏనుగు పుష్పకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నిరు పేదలు అస్పత్రిలో ఆరోగ్యం కోసం ఖర్చు చేసిన బిల్లులను ముఖ్య మంత్రి సహాయనిధి కింద భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో చెక్కులు మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకల రాయకొమురు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధరి రవీందర్, చిలుముల రాజమౌళి, దానవేణి రాయకొమురు, మెంగని నటరాజ్, పిట్టల సాంబయ్య, బొజ్జం వేణు, కరా?కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి / కొడకండ్ల

రైతును రాజును చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ముత్తారం, తీగారం, లక్ష్మీనారాయణపురం గ్రామాల్లో, కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 17 తేమశాతంతో ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. దళారీలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దన్నారు. రైతు సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉందన్నారు. గత రైతులను విస్మరించారని, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేయాలని తెలిపారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి తెలంగాణను ఆదర్శంగా నిలిపిందన్నారు. తేమశాతం పేరుతో, తాలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాలైన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే ప్రజా సంక్షేమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవలే మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ బోనగిరిశ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇన్చార్జి ఎంపీడీవో రవీందర్, ఏపిఎం పిట్టల నరేందర్, నాయకులు పోగు శ్రీనివాస్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, భూమా రంగయ్య, నలమాస రమేష్ గౌడ్, సీసీలు కారుపోతుల వెంకటేశ్వర్లు, అనురాధ, శోభ, సొసైటీ డైరెక్టర్లు కారుపోతుల శ్రీనివాస్, వీరన్న సిఏలు, మొండ్రాయి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

నవతెలంగాణ-బచ్చన్నపేట

కళ్యాణ లక్ష్మి చెక్కుల కొరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో చెక్కును పంపిణీ చేయడానికి రావాలని అధికారులు తెలిపినప్పటికీ తీరా పంపిణీ చేసే సమయంలో నేను వస్తున్నాను అంటే ప్రోగ్రాం రద్దు చేయడం జరిగిందని తెలపడంతో తన మనోభావాలు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు చెక్కుల పంపిణీ కొరకు గ్రామాల నుండి మహిళలు వచ్చి వేచి ఇబ్బందులు పడుతుంటే చెక్కుల పంపిణీకి రావాలని అధికారులు చెప్పి తీరా మండల కేంద్రంలోకి రావడంతో ప్రోగ్రాం రద్దు చేయడం జరిగిందని మంత్రితో ఇప్పించడం జరుగుతుందని తెలిపారన్నారు. మంత్రివస్తే బచ్చన్నపేట చెరువు గురించి వారి దృష్టికి తీసుకెళ్తామని అలాకాకుండా ఇంకెవరితోటో ప్రోటోకాల్ పాటించకుండా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడానికి వీలులేదని ఆగ్రహంవ్యక్తం చేయడంతో కార్యాలయం ముందునే చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ రకంగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగుతుందని ఆగ్రహంవ్యక్తం చేశారు.

ఇప్పటికైనా అధికారులు ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రమణారెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల మాజీ మండల అధ్యక్షులు జూడల కనకయ్య, మాజీ సర్పంచులు వడ్డేపల్లి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని ఎమ్మెల్యే కడియం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్ బాత్రూంలను, తరగతి గదులు ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సురక్షిత మంచి నీళ్ళు వస్తున్నాయా అని వారిని అడగ్గా వస్తున్నాయని బదులిచ్చారు. మీరు బాగాచదువుకోవాలని విద్యార్థినులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి భరోసా కల్పించారు. కూరగాయలు, పప్పులు, బియ్యం శుభ్రంగా ఉంచాలని మన ఇంట్లో పిల్లలను ఎలాగైతే శ్రద్ధగా చూసుకుంటామో ఇక్కడ ఉన్న పిల్లలను కూడా మీ పిల్లలుగా భావించి అంతే జాగ్రత్తగా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించా లని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కాలం పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్య వసతి, పౌష్టిక ఆహారం అందిస్తోందని, విద్యార్థినిల విద్యా ఆరోగ్యం పట్ల రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, డైరెక్టర్ శ్రీలతరాజారవీందర్ రెడ్డి, మోహన్, నాయకులు నాగరాజు, రమేష్, గణపతి అశోక్, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో రసాభాస

కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణుల బాహాబాహి...



నవతెలంగాణ-జనగామ

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు ఒకరినొకరు తోసుకొనే పరిస్థితితో ఘర్షణ వాతావరణం నెలకొంది. శుక్రవారం పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం ఫ్లెక్సీలో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటో ఎందుకు పెట్టలేదని కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నించారు.దీంతో బీఆర్ఎస్ శ్రేణులు, 2వవార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత ముందుకు వచ్చి అప్పటి ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం డబ్బులుతోపాటు తులం బంగారం ఎందుకు అందజేయడం లేదని ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.పరిస్థితిని గమనించిన పోలీసులు వారిని నివారించి ఇరువర్గాలను దూరంగా పంపించారు. ఈ విషయంలో జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా మాట్లాడడం సరైనది కాదని, చెక్కుల పంపిణీలో గొడవ సృష్టించడం సరైనది కాదని స్పష్టం చేశారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే కడియం





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్ / లింగాలఘణపురం

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో రైతులకు అండగా ఉండాలని, రైతులు పండించిన పంటను దళారులకు అమ్ముకోవద్దని, కేవలం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకుని లాభపడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిఅన్నారు. లింగాలఘణపురం మండలం గుమ్మడవెల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెంలో వేరువేరుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డితో కలిసి వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండించిన పంట పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలుచేయాలని, తద్వారా మద్దతు ధరను రైతులు పొందే అవకాశం ఉంటుందని, రైతులను ఆదుకోవాలని సదుద్దేశ్యంతో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్న, దొడ్డు రకం వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్ని వేర్వేరుగా ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీకి సూచించారు.వాతావరణ మార్పుల్లో ప్రస్తుతం ఊహించని తీరుగా ఉందని, టార్పలిన్ సదుపాయం ఎక్కువ సఖ్యంలో రైతులకు అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. రైతులు కూడా పడించిన ధాన్యం మేలురకంగా, తేమ ఎక్కువగా లేకుండా 17శాతం ఉంటే ధాన్యం కొనుగోలు చేసి, తూకం చేసి, త్వరితగతిన రైతు అమ్ముకున్న తర్వాత రెండు, మూడురోజుల్లోనే డబ్బులు అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ముందస్తు ఆలోచనతో రైతాంగం ఆగం కావొద్దని, కష్టించి పండించిన పంటను అడ్డగోలుగా దళారులకు అమ్ముకోవద్ధని, నష్టపోవద్దనే ఆలోచనతో ఈసారి సన్నవడ్లకు మద్దతు ధరతో పాటుగా సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ.500లు ప్రతీ క్వింటాకు అందజేస్తుందని, రైతులు వినియోగించుకోవాలన్నారు. రైతులు పండించిన పంట పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.

ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, నూకలబలయ్య, డీసీఓ రాజేందర్ రెడ్డి, ఏడీఏ రామారావు, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఏవో చంద్రన్ కుమార్, ఏపీఎం కుమారస్వామి, డైరెక్టర్లు చింత ఎల్లయ్య, చట్ల కుమారస్వామి, మారపాక వసంత్, నాయకులు తోట వెంకన్న, ఎల్లగౌడ్, రంజిత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయం

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా టీఎస్ యూటీఎఫ్ పనిచే స్తుందని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్‌అన్నారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నమోదుప్రక్రియలో భాగంగామండలంలోని చాగల్లు, మీదికొండ, తాటికొండ, స్టేషన్‌ఘన్‌పురం, శివునిపల్లి,మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలు సందర్శించారు.ఈసందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఈ పర్యాయం కూడా సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డినే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బలపరుస్తూ పోటీలో నిలిపిందన్నారు. గత ఆరేళ్ల పదవీకాలంలో నర్సిరెడ్డి ప్రభుత్వ విద్యారంగ సంక్షేమానికి ప్రభుత్వాలకు అనేక సూచనలు చేశారని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల సంక్షేమం కోసం తనదైన శైలిలో పోరాడి, అనేక ఫలితాలు సాధించారన్నారు. ఈ తరహాలో గత డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ విద్యారంగ సంక్షేమ కోసం ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సూచనల మేరకు ఈ విద్యా సంవత్సరం జూన్ నుండిఎంతోవేగంగా అనేక మార్పులు జరిగాయన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ జూన్ నెలలో మల్టీ జోన్-2లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు, రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ బదిలీలు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు, డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయుల నియామకాలు ఇవన్నీ నర్సిరెడ్డి కృషి ఫలితమే అన్నారు. సామాజిక న్యాయం, విద్యార్థుల వికాసం కోసం నర్సిరెడ్డిని మరోమారుగెలిపించుకోవడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శేషభట్టర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

తమ్మడపల్లి (జి) నుండి 'తహసిల్' వరకు పాదయాత్ర

తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను, రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో నుండి సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తమ్మడపల్లి (జి) నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్రగా వచ్చి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ శంకరయ్యకు అందించారు. ఈ సందర్భంగా రాపర్తి సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల వాగ్దానంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్లలో రైతులు తీసుకువచ్చే ధాన్యానికి, తాలు పేరుతో కోతల పేరుతో కోస్తే, మంచిగా ఉండదని హెచ్చరించారు. ఐకెపి సెంటర్లో ధాన్యం తీసుకువచ్చే రైతులకు నీడ, మంచినీరుతోపాటు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈర్యాలీ సూచన మాత్రమే. రారున్న వారం రోజులలో రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, ఐకెపి సెంటర్లో సౌకర్యాలు, రైతులకు బోనస్, ధరణి సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రభుత్వ కార్యాలయం ఎదుట రైతులను ఏకంచేసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు ఎండి.షబానా, కాట సుధాకర్, గుండెబోయిన రాజు, నక్క యాకయ్య గంగరాజు, వడ్లకొండ సుధాకర్ , నర్సింగ్ రోజు, నల్ల తీగల శ్రీనివాస్, సాయి, నర్సింగ్, వేల్పుల రవి, ప్రభాకరు, వీ.రాజు, తాటికాయల రేణుక, శోభ, నాగరాజు, పులిగిల్ల పాల్గొన్నారు.

రక్త దాతలు ప్రాణ దాతలు : డీసీపీ రాజమహేంద్రనాయక్



నవతెలంగాణ-జనగామ

త్యాగానికి ప్రతీకైన రక్తదానం చేసే దాతలు అందరూ ప్రాణదాతలని జనగామ డీసీపీ రాజమ హేంద్రనాయక్ అన్నారు. శుక్రవారం ఉదయం వెస్ట్ జోన్ వరంగల్ పోలీస్ కమిషనరేట్, జనగామ జిల్లా రెడ్ క్రాస్‌సొసైటీ, జనగామరక్తనిధి సంయుక్త ఆధ్వర్యంలో జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తాను స్వయంగా రక్తదానం చేసి ప్రారంభించిన ఈ శిబిరంలో నర్మెట సీఐ అబ్బయ్య, స్థానిక ఎస్ఐలు రాజేష్, చెన్నకేశవులు, పలువురు పోలీస్ సిబ్బంది యువజనులు, పౌరులు, లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు పాల్గొని 221 యూనిట్ల రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఏసీపీ పార్థసారథి అధ్యక్షత వహించగా స్టేషన్‌హౌస్ ఆఫీసర్ పి.దామోదర్‌రెడ్డి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ 1960 నుండి పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సలు నిర్వహిస్తూ ఈ సందర్భంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిం చడం సాంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఒకరు రక్తదానం చేయడం వల్ల సుమారు ఐదుగురు అవసరార్థులను ఆదుకోవచ్చునని అన్నారు. రక్త దానం చేయడం వల్ల ఆరోగ్య వంతులుగా ఉండడమే కాకుండా తద్వారా లభించే శారీరక ఫలితాల గురించి జనగామ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సీనియర్ డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి వివరించారు. రక్తదానం పట్ల ఉన్న అపోహల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ రక్త దానంచేసే అలవాటు అలవర్చుకోవాలని రెడ్ క్రాస్ నాయకుడు డాక్టర్ సిహెచ్.రాజమౌళి సూచించారు.

ఈ సమావేశంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, నర్మేట్ట సీఐ అబ్బయ్య, జనగామ బ్లడ్‌బ్యాంక్ వైద్యాధికారులు డాక్టర్ పి.కరుణాకర్‌రాజు, ఎం.దివ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు భరత్, శ్వేత, హమీద్, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ ల నాయకులు పురప్రముఖులు కృష్ణ,జీవన్ బజాజ్, శ్రీరాం శ్రీనివాస్, ఎ.నర్సిరెడ్డి, వై.సంజీవరెడ్డి, డాక్టర్ డి.శివశంకర్ రావు, గాదె నర్సింహులు, లోకమంతారెడ్డి, జక్కుల వేణుమాధవ్, శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల కుమార్, బైరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లక్షలు వెచ్చించి నిర్మించారు లక్షణంగా వదిలేశారు : సీఐటీయూ



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి లో వ్యవసాయ మార్కెట్ యార్డును లక్షల రూపాయల ప్రజా వెచ్చించి నిర్మించారు. రైతులకు వినియోగంలోకి తేవడానికి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న , మండల నాయకులు మాసంపల్లి నాగయ్య అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015లో అట్టహాసంగా ప్రారంభించిన మార్కెట్ యార్డు 10ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తిగా రైతులకు వినియోగంలోకి తేవడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. వానాకాలం వరి ధాన్యం, పత్తి పంట చేతికి వచ్చి స్థానికంగా ఉన్న మార్కెట్లో అమ్ముకుందామంటే మార్కెట్ కొనుగోలు ప్రారంభించని పరిస్థితి నెలకొందని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేసిందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని వెంటనే మార్కెట్లో కొనుగోలు జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. ప్రభుత్వ మార్కెట్ యార్డులో కొనుగోలు లేకపోవడంతో స్థానిక ప్రైవేటు వ్యాపారస్తులు ముఖ్యంగా పత్తి ,వరి ధాన్యం తమ ఇష్టా రీతిన కొనుగోలు చేస్తున్నారని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఇంటి వద్దనే ప్రైవేటు ప్రత్తి వ్యాపారస్తులు తేమ , నాసి రకం పేరు తో మార్కెట్ ధర ఇవ్వకుండా తమకు నచ్చిన రేటు కు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఆరుగాలం కష్టపడ్డ రైతులు యిట్టి విధానం వల్ల నష్టపోతున్నామని నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతుల అభివృద్ధియే మా లక్ష్యం అని నినదీస్తున్న ప్రభుత్వం వెంటనే మార్కెట్ యార్డుల్లో కనీస సౌకర్యాలు కల్పించి కొనుగోలు చేపట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.వేణు, సమ్మయ్య శ్రావణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-జనగామ

అర్హులైన ప్రతి కుటుంబానికి అభివద్ధి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తమదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ టౌన్, జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాలకు చెందిన 70మంది లబ్ధిదారులకు 22,48,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని గాయత్రి గార్డెన్లో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి జనగామ టౌన్, జనగామ మండలంకు సంబంధించిన 93మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్షా 116 చొప్పున రూ.9,310,788 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా జనగామ నియోజకవర్గంలో ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ఇంటికి అందుతాయా అన్నారు. ఆ దిశగా తాను కృషి చేస్తానన్నారు. గత బిఆర్ఎస్ హయంలో పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ గారు అద్భుతమైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయి అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అని చెప్పారు. వినూత్న మైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం గత రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని స్పష్టం చేశారు. తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత దవాఖాన నీలిమా హాస్పిటల్ లో ఉచిత వైద్యం కొనసాగుతుందని, నిత్యం నియోజకవర్గానికి చెందిన 350 మంది రోగులు వస్తున్నారని వారి కోసం దవాఖాన ఆవరణలో ప్రత్యేక హాల్ నిర్మించినట్లు తెలిపారు..పార్టీలకతీతంగా దవాఖానలో వైద్య సేవలు కొనసాగుతాయనని పేర్కొన్నారు. తాను అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజాసంస్థల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి







నవతెలంగాణ-జనగామ

గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీరిమర్స్ మెంట్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్య డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం జనగామ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ జగన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న రూ.8300 కోట్ల స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. అదేవిధంగా స్కాలర్షిప్‌లతో సంబంధం లేకుండా చదువు పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై అనేకమార్లు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అద్దె భవనంలో ఉంటూ సరేనా మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే లను, నియోజక వర్గ ఇంచర్జులను అడ్డుకుంటాం అని హెచ్చరించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నాను.

ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజుల కమిటీ ఏర్పాటు చేసి ఫీజు తీసుకోవాలని అన్నారు.విద్య హక్కుచట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనాథ్, రవి,రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజ్ రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని లేకుంటే ఆందోళన ఉధృతంచేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ధర్మబిక్షం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక మండల తహసిల్దార్ హుస్సేన్ గారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెమోరండం శుక్రవారం అందజేశారు.వేరువేరుగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సమస్యలు తెలుసుకోన్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నీరుగార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడి పది నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు .కావున వెంటనే నిధులను విడుదల చేయాలని లేకుంటే విద్యార్థి సంఘాలన్ని ఏకమై మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ గౌడ్ మండల ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యకర్తలు పూజ, స్పందన, సంధ్య, అరుణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకం సాధించిన విద్యార్థి గుడిసె శ్రీనితకు అభినందనలు



నవతెలంగాణ-మరిపెడ

ఈనెల 23, 24, 25న గద్వాల లోని బృందావన్ గార్డెన్ లో ఎస్ జీఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు జరిగాయి. కాగా స్తానిక ఎల్లంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన గుడిసె శ్రీనిత అండర్-32 కేజీ విభాగంలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించింది. శుక్రవారం సదరు విద్యార్థిని పాఠశాల అధ్యాపకులు ఘనంగా అభినందించారు. వచ్చేనెల 8న నుంచి 12వరకు మధ్యప్రదేశ్ విదిషలో జరగబోవు జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొంటుందని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి భాస్కర్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు తెలిపారు. శ్రీనిత గత సంవత్సరం సెల్ఫ్ డిఫెన్స్‌లో భాగంగా నేర్చుకున్న తైక్వాండో నుండి జాతీయస్థాయికి ఎంపికైందని, తమ పాఠశాలకు గర్వకారణ మన్నారు. అనంతరం శిక్షకులు కల్లేపల్లి రమేష్‌కు, జిల్లా విద్యాశాఖ అధికారికి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జీసీడీఓ విజయ్ కుమారికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమాలు
- సీపీఐ(ఎం) మండల మహాసభలో కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు సోమయ్య







నవతెలంగాణ-గార్ల

బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ మైన ఫాసిట్టు మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టు శ్రేణులు నిరంతరం పోరాటాలు చేసేందుకు ప్రజలతో సంబంధాలు కలిగి ఉండాలని సీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో పార్టీ మండల 9వ మహాసభ శుక్రవారం సీతారాం ఏచూరినగర్ లోని సూర్నపు సావిత్రమ్మ ప్రాంగణంలో జి రాజారావు, ఎ సత్యవతి, ఐ గోవింద్ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. బీజేపీ అంటేనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం, రాజ్యాంగ సంస్థల హక్కుల ను హరించడం అన్నారు. క్రిమినల్ చట్టాలు తీసుకొచ్చి రాజ్యాంగాన్నే మార్చే కుట్ర చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్షాల ఒత్తిడితోనే ఉపాధి హామీ చట్టం, అహార భద్రత, పోడు సాగుదారులకు హక్కు చట్టం, సమాచార హక్కు చట్టాలు వచ్చాయని చెప్పారు. ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీల పని అయి పోయిందని గ్లోబల్ ప్రచారం చేస్తున్న కార్పోరేట్ మీడియా, తప్పు ప్రచారం చేస్తున్న కొందరు వ్యక్తులు శ్రీలంకలో ఇటివల కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందనే విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. పదేండ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏం ప్రయోజనాలు చేకూర్చని బీఆర్ఎస్‌కు హామీలు అమలు చేయాలనే హక్కు లేదని చెప్పారు. అచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చి పెన్షన్ రూ.4వేలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగాలు రైతుబంధు తదితర హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని చెప్పారు. బీజేపీని నిలువరించేందుకు అన్ని పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముందుగా మహసభ ప్రాంగణంలో సీతారాం ఏచూరి, పుచ్చలపల్లి సుందరయ్య, బుద్దాదేవ్ భట్టాచార్య,మల్లు స్వరాజ్యం, దేవుల పల్లి యాకయ్య, గుగులోత్ ధర్మా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాను సీనియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఎగురవేశారు. పట్టణ పురవీధులలో ఎర్ర జెండాలను చేత పట్టుకొని భారీ ప్రదర్శ నిర్వహించారు. ప్రజానాట్య మండలి సభ్యులు పాడిన పాటలు ప్రజలను అలోచింపజేశాయి.ఈ మహసభ లో జిల్లా నాయకులు శెట్టి వెంకన్న, ఆకుల రాజు, అలవాల వీరన్న,కె.కవితా,బి.హరి, బి అశోక్ కుమార్, కుంట ఉపేందర్, నక్కా సైదులు,మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సినియర్ నాయకులు జె నరసింహారావు, కె ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం : ఎమ్మెల్యే మురళీనాయక్





నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్థికంగా ధనిక రాష్ట్రమైన తెలంగాణను గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసి దివాలా రాష్ట్రంగా చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ విమర్శించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. మొత్తం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ 33 చెక్కులను గాను రూ. 33లక్షల3వేల,828 అందచేశామన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఏ కార్యకర్తను గాని నాయకుల్ని గాని పట్టించుకోకుండా పరిపాలన చేశారని విమర్శించారు బీఆర్ఎస నాయకులు వేల కోట్లు వెనకేసుకుని తెలంగాణను భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. సోషల్ మీడియాల్లో బీఆర్ఎస్ నాయకులు కావాలనే కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ సౌలభ్యం కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికి లేకుండా చేసి తీరుతామని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త, నాయకులకు ఇందిరమ్మ కమిటీలో పేరు లేదని అపోహలకు పోవద్దని అన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త, నాయకుడికి రాబోయే రోజుల్లో ముచిత స్థానాన్ని కల్పిస్తానని భరోసా ఇచ్చారు. కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేసి రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, వార్డు కౌన్సిలర్లు పోత రాజు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు నారాయణ, బోల్ల రాజు, ఎడ్ల రమేష్, వినయ్, ఫరూక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం : ఎమ్మెల్యే

క్రీడల్లో చురుకుగా పాల్గొనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో దుపటి వినయ్ సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడా దుస్తులు అందించిన ధూపాటి వినయ్‌కు పాఠశాల యజమాన్యం ధన్యవాదాలు తెలిపింది. అన్ని పాఠశాలలు 10/10 జీపీఏ ఉత్తీర్ణత సాధించాయని, దీనిని ఇలాగే కొనసాగించాలని అన్నారు. పాఠశా మరుగుదొడ్లు ప్రహరీ గోడకు నిధులు కేటాయిస్తామని అన్నారు. మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, స్థానిక 1వ వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, యూత్ నాయకులు ధూపాటి వినయ్, గిరిబాబు, శ్రీపాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్





నవతెలంగాణ - మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామ చంద్రనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో ఆయన పర్యటించారు. బస్టాండ్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. బస్టాండ్ పరిసరాల ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని, బయటి వాహనాలు బస్టాండ్ ఆవరణలో ఉంచవద్దని ఆర్టీసీ డీఎంను ఆదేశించారు. బస్టాండ్ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న కాంప్లెక్స్ తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకన్న, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బుక్స్ బ్యాగులు పంపిణీ..

మరిపెడ మున్సిపాలిటీ 11వ వార్డు పరిధి మాకులతండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ బ్యాగులను ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పంపిణీ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 11 వేల మందికి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్టు తెలిపారు. రానున్న కాలంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నమన్నారు. అన్ని స్కూళ్లకు మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ బాష్పంగు లక్ష్మి, పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ పాను గోత్ రాంలాల్, రమేష్, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.

పార్టీ పటిష్టతకు పనిచేయాలి

చిన్నగూడూరు : పాత,కొత్త అని కాకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అందరు కలిసి సమన్వయంతో పని చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చారని అన్నారు. మహిళలకు భృతి, రైతు భరోసా వంటివి మార్చి బడ్జెట్ సమావేశాల్లో అమలు చేయన్నుట్టు తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్, హెల్త్ కార్డ్, జనవరి నాటికి ప్రతి ఇంటికి సర్వే చేసి ఇవ్వనున్నట్లు తెలిపారు. సన్న బియ్యం లబ్ధిదారులకు త్వరలోనే అందించనున్నట్లు తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పడకల గదుల నిర్మాణం చేసి డబ్బులు దండుకున్న విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు, స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక ఇవ్వాలని కోరారు. తక్షణమే మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకొని, పార్టీలో తారతమ్యాలు లేకుండా చేసుకోవాలని హితవు పలికారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యలను తనకు లేఖ ద్వారా ఇవ్వాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చిన్నగూడూరు మండలంలో ఏర్పాటు చేయాలని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 30 ఎకరాల స్థలం ఉంటే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. నాయకులు రఘువీరారెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు బిక్కు, మూల మురళీధర్ రెడ్డి, దొంగారి నర్సయ్య, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మాజీ కోఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాదుకు మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ మున్సిపల్ కార్మికులు మహాకోట రైల్వే స్టేషన్ నుంచి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, కాంపెల్లి శ్రీను, పుష్ప రాజ్, జానీ వెంకన్న, శ్రీకాంత్ మనోహర్, సైదులు, ఎల్లయ్య, ఏమ్మడి పద్మా లక్ష్మి, సుజాత, అర్చన తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్ పునర్ ప్రారంభం

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్‌గౌడ్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బాగాంధీ పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్‌ను అదే గ్రామా నికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్‌గౌడ్ సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి శుక్రవారం పునర్ ప్రారంభించారు. మండల విద్యాధికారి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్ గౌడ్ ప్రారంభించారు. కొన్నేండ్లుగా మరమ్మతులు నోచుకోక నిరుపయోగంగా ఉన్నది. విషయం తెలుసుకున్న సతీష్‌గౌడ్ సొంత ఖర్చుతో మరమ్మతు చేయిం చడం జరిగింది. ఆయనకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలి పారు. పాఠశాల ఎస్ఓ(స్పెషల్ ఆఫీసర్) సునిత పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఎమ్మార్వో భగవాన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ స్కాలర్షిప్స్ పెండింగ్‌లో ఉండడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ స్కాలర్షిప్, రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాకు కన్వీనర్ గుగులోత్ సూర్యప్రకాష్, జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు గుండ్ల రాకేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, ప్రవీణ్, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ 48 గంటల దీక్ష విరమణ

నవతెలంగాణ-గూడూరు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతుల సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల నాయకులు చేపట్టిన 48 గంటల దీక్షను శుక్రవారం విరమింప చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద కూర్చున్న ముఖ్య నాయకులు ఎండి రహీం పాషా, భూక్య సురేష్ నాయక్, బోడ ఎల్లయ్య నూకల అశోక్, భాను, విజయ్, ఎండి హైమద్ మైదం రాజ్, దోమ వెంకన్న చీదురు అనిల్, ఎడ్ల నాగేంద్రబాబుకు మండల అధ్యక్షులు వేం వెంకటకృ ష్ణారెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మాజీ ఎంపిటి బోడ కిషన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న, సొసైటీ డైరెక్టర్ రెడ్ల రమేష్. నాయకులు దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలి

సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండలం గుండెపుడి గ్రామ శివారులో గుండెపుడి నుండి బురహన్‌పురం వెళ్లే ప్రధాన ప్రధానరహదారిక మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) గుండెపుడి గ్రామ కార్యదర్శి గుండాగాని మధుసూదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ ప్రధాన రహదారిపై పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ గ్రామం నుండి రోజు వారి పనుల రీత్యా 200 నుంచి 300మంది ఈ రహదారిపై నడుస్తున్నారని అన్నారు. కానీ రోడ్డు సౌకర్యంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. పంచాయత్ రాజ్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకుంటే దశలవారీ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండెపూడిశాఖ కార్యదర్శిలు బోడపట్ల రాజశేఖర్, షేక్ షరీఫ్, అలీ శ్రీనివాస్‌రెడ్డి, కందాల రమేష్, బయ్యా సురేష్, బింగి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 5న మహా ధర్నా: టీయూసీఐ

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్స్ జేఏసీగా ఏర్పడి తమ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 5న తలపెట్టిన చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొర్రూరులో బస్టాండ్ వద్ద, అమ్మాపురం రోడ్డు తదితర ఆటో అడ్డాలపై ప్రచారం నిర్వహించి పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహాలక్ష్మి పథకంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్స్ కుటుంబానికి నెలకు రూ.12000 ఆర్థిక సహాయం చేస్తానని ఇచ్చిన మాట అమలుకు నుచుకోవడం లేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు మాదిరిగా మోటార్ అండ్ ఆటో వర్కర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అర్హులైన ఆటో డ్రైవర్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలఎని కోరారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించి అర్హులైన వారికి ఆర్టీసీలో, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో డ్రైవర్స్ గా అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఎస్‌వివో పాలసీ వల్ల ఇన్సూరెన్స్ బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకోవటం సరికాదని అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు ఆటో డ్రైవర్స్ వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుక మల్లేష్, మోహన్, సాయి, ఉపేందర్, అరవిందు, రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు...

పంటల నమోదు చేయించుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రైతులు సాగుచేసిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో వానాకాలం-2024 పంటల నమోదు పునర్ పరిశీలన చేసి, పలు పంట క్షేత్రాలను సందర్శించారు. పంటల నమోదు చేసుకోకుంటే పంట ఉత్పత్తులు అమ్మే సమయంలో ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. పంటలలో వివిధ పురుగులు ,తెగులను గమనించి, వాటి నివారణ చర్యలకు పలు సలహాలు సూచనలు చేశారు. కేసముద్రం మండల వ్యవసాధికారి బి వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారి మంగ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభం

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి జి మరియన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

ఆయిల్ పామ్ సాగు చేస్తే రైతులకు ఎంతో లాభం ఉంటుందని పంట మార్పిడితో ఆయిల్ పామ్ సాగు పెంచాలని జిల్లా ఉజ్వల, పట్టు పరిశ్రమ అధికారి జినగు మరియాన్న అన్నారు. మండలంలోని ఎర్రబెల్లిగూడెం, కాచికల్, మేచరాజుపల్లి గ్రామాల రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్‌లో డిమాండ్ వున్న ఉద్యాన పంటలు సాగు చేయాలని కోరారు. చుట్బా, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని అన్నారు. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, ఎరువులు, మందుల వాడకం తదితరవాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పి కిషన్‌రావు, పి దేవేందర్ రావు, మనోహర్, పి సత్యనారాయణరావు, ఎల్లా గౌడ్, జి అశోక్, జి రవీందర్ రెడ్డి, ఉద్యాన అధికారి ఏజే శాంతి ప్రియదర్శిని, టిజి ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి రాములు, ఫీల్డ్ అధికారులు మమత, వెంకట్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు, వసతి గృహాలను తనిఖీ

నెల్లికుదురు మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్కూల్ మరియు ఎర్రబెల్లిగూడెం అంగన్‌వాడీ స్కూల్స్, ప్రాథమికోన్నత పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి మరియన్న తనిఖీ చేశారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు కోసం నిరంతరం విద్యనందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరిశుభ్రత పా టించాలని, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

'పార్కు మరమ్మతు పనులు చేపట్టాలి'

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డు ఎన్జీవోస్ కాలనీ పార్కు మరమ్మతులు చేపట్టాలని కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు మా ర్నేని రఘు కోరారు. శుక్రవారం మున్సిపల్ ఏఈ కుమార్‌కు సమస్యలు విన్నవించారు. పార్కులో టాయిలెట్స్ మరమ్మతులు చేపట్టాలని కోరారు. పార్కులోక్రోటాన్ మొక్కలను పెట్టించాలని, పార్కు గోడలకు పెయింటింగ్ వేయించాలని, వెలగని లైట్లకు మరమ్మతు చేయించాలని కోరారు. జిమ్‌లో రబ్బర్ టైల్స్ తొలగించి గచ్చు చేయించాలని, చిన్నపిల్లల ఆట వస్తువులకు మర్మతులు చేయించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సకాలంలో నమోదు చేయాలి

వైద్యారోగ్యశాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

సకాలంలో గర్భిణుల వివరాలు నమోదు చేసి వారికి వైద్యాధికారి తో పరీక్షలు చేయించి టీకాలు వేయాలని మహ బూబాబాద్ వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, రామన్నపేట్ కాలనీ సబ్ సెంటర్ బీస్తాబజార్ యుపిఎస్సి పాఠశాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు చేసి ముందుగా డెలివరీ డేట్ తెలియజేయాలని అన్నారు సాధారణ కాన్పులు అయ్యేలా చూడాలని కోరారు. డెలివరీ అయిన తర్వాత శిశువుకు టీకాలను అందించాలని అన్నారు. మురుగు గుంతల్లో టిమోపాస్ బ్లీచింగ్ చల్లించామని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉండాలని తెలిపారు. ఏఎన్ఎం మమత, అంగన్‌వాడీ టీచర్ హేమ, ఆశాలు జనని, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఎంఈఓ బుధారపు శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయిలో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో 2వవిడత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత విద్య, మధ్యాహ్న భోజన వసతి, నోటు పుస్తకాల పంపిణీ, దుస్తుల పంపిణీతో పాటు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. సర్కారు పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సీఆర్పీలు వేముల సంతోష్, నిరంజన్ పాల్గొన్నారు.

వాహనలను ఎస్ఐ తనిఖీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామ సమీపంలో కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్ వాహన తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. వాహన సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని అవగాహన కల్పించారు. కేసముద్రం పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస్ రెడ్డి అన్నాడు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం వరంగల్ మై భారత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జినుగు మరియాన్నతో కలిసి ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పర్యావరణం పై ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటామన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. లక్ష్మీ బంజారా యూత్ క్లబ్ ప్రెసిడెంట్ రమేష్, నవయుగ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ వీరన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్స కట్ల అనిల్‌కుమార్, ఇతర యూత్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపక అధ్యాపకేతరులు, తదితరులు పాల్గొన్నారు.

'క్షయ నివారణకు సహకరించాలి'

నవతెలంగాణ-గార్ల

క్షయ(టిబి) నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ కోరారు. గార్ల,ముల్కనూరు హాస్పటల్లో శుక్రవారం 40మంది అనుమానిత టిబిగ్రస్తుల నుండి శాంపిల్ సేకరించి పరీక్షలకు పంపారు. అనంతరం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. హెచ్ఐవి, వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్న వారికి సులభంగ టీబీ సోకుతుందని అన్నారు. దానిని ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడకపోతే సమాజంలో మరింత మందికి సోకే ప్రమాదం ఉందని అన్నారు. టీబీ లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. క్షయ బాధితులు పోషకాహారం తీసుకుంటూ పరిశుభ్రత పాటించాలన్నారు. వైద్య సిబ్బంది ఇస్మాయిల్, జయరాం, రత్నాకర్, ఏఎన్ఎం లు,ఆశా లు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-గార్ల

డ్రగ్స్‌మత్తు పదార్థాలైన గంజాయి, కుకాన్, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి మదార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ ఐవి రాజకుమారి అధ్యక్షతన శుక్రవారం అవగహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ కు అలవాటు పడి విద్యార్థులు, యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కలిగి ఉండి ప్రజలకు వివరించాలన్నారు. కళాశాల అధ్యాపకులు లక్మలాల్, వేముల రవీందర్, జోగ్య నాయక్, సోమన్న, ప్రసాదరావు, రాంబాబు, డాక్టర్ శ్రీనివాస్,సుజాత,స్రవంతి, సంధ్య,అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి పరపతి సంఘం అధ్యక్షుడిగా గుల్లపల్లి రాజ్‌కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన భద్రకాళి పరపతి సంఘం ఐదేండ్ల కాలపరిమితికి గాను అధ్యక్షునిగా గుల్లపల్లి రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భద్రకాళి పరపతి సంఘం 21వ వార్షి కోత్సవ సమావేశాన్ని శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే పరపతి సంఘ సభ్యులందరికీ స్థలం కొనుగోలు చేయడం సంఘం పనితీరుకు నిదర్శనమన్నారు. అధ్యక్షుడు గుల్లపల్లి రాజకుమార్ మాట్లాడుతూ సభ్యుల సహకారంతో జనగామ సమీపంలోని సంఘానికి సంబంధించిన స్థలంలో సభ్యులందరికీ విడివిడిగా ప్లాట్లు కేటాయించేందుకు ప్రయత్నిస్తామన్నారు. సమావేశంలో గత రెండేండ్లకు సంబంధించిన ఆర్థిక ఆదాయ నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో పరపతి సంఘం ప్రతినిధులు ధూపం సంపత్, గోరంటాల మనోహర్, సిద్ధోజు శ్రీనివాస్, శివాజీ, నవీన్, ప్రభాకర్, శ్రీనివాస్, సత్యనారాయణ, సాంబశివుడు, చందర్, సురేష్, ప్రభాకర్, రాజు పాల్గొన్నారు.



నూతన కమిటీ ఎన్నిక

సంఘం 21వ వార్షికోత్సవ సమావేశం అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుల్లపల్లి రాజ్ కుమార్, గోగికార్ కిరణ్ కుమార్ కోశాధికారిగా మాటేటి విద్యాసాగర్ సహాయ కోశాధికారిగా సల్ల రాజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కాటమయ్య కిట్లు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేటలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్వతగిరి గౌడ సంఘం సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం వారిని అభినందించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,పీ ఏ సి ఎస్ డైరెక్టర్ గంగాధర్ రావు,గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగు జనార్దన్, సొసైటీ అధ్యక్షుడు పుల్లూరు సారయ్య, ఉపాధ్యక్షుడు రంగు వెంకన్న, సాయిలు, వడ్లకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు రూ.26వేల వేతనమివ్వాలి

ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలీల్ సాహెబ్

నవతెలంగాణ-వరంగల్

మున్సిపల్ కార్మికులందరికీ రూ.26వేల కనీస వేతనమివ్వాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలీల్ సాహెబ్ అన్నారు. వరంగల్ జిల్లా పోతన ఆడిటోరియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మున్సిపల్ ఎన్.ఎమ్ఆర్, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ డైలీ వేయిజ్ కార్మికుల జిల్లా సదస్సును శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పాశం రవి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సదస్సులో ఐఎన్టీయూసీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలీల్‌సాహేబ్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించబోయే 2, పిఆర్సిలో కనీస మూలవేతనం రూ.26వేలు నిర్ణయించి ప్రభుత్వం ఉద్యోగులకు వర్తించి, డీఏలకు వర్తింపచేయాలని టైమ్ స్కేలుగా గుర్తించాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులు, మలేరియా, డ్రైవర్సు కంప్యూటర్స్ వివిధ విభాగాలు పని చేస్తున్న కార్మికులందర్నీ పర్మెంటు చేయాలన్నారు. వయస్సు మీరిన అనారోగ్యానికి గురైన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈసదస్సులో ఏఐటీయూసీ నాయకులు ఏల్చుల ధర్మరాజు, వేల్పుల సారంగపాణి, టీఎంఆర్పిఎస్ అధ్యక్షులు బొట్ల బిక్షపతి, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు రామచంద్రరావు, ఉపాధ్యక్షులు కొమ్ము జ్ఞానోదర్, గ్రేటర్ సలదారులు లింగం సంజీవరెడ్డి, బైరబోయిన గట్టయ్య పాల్గొన్నారు.



రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-సంగెం

కాపులకనపర్తి ది రైతు సేవా సహకార సంఘంలో జరిగిన అవినీతిపై వెంటనే విచారణ జరిపి, రైతులకు రుణమాఫీ రాకుండా కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎండీ ఇస్మాయిల్, కార్యదర్శి కుసుంబ బాబురావు డిమాండ్ చేశారు. గురువారం సొసైటీలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొని సమీక్ష జరిపిన సందర్భంలో ఆయనకు సహకార సంఘం సమస్యల మీద వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కాకుండా కారకులైన సొసైటీ బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రేవూరికి విన్నవించుకున్నామన్నారు. సొసైటీలో అవినీతిపై విచారణ చేసి, సొసైటీకి సంబంధించిన ఆస్తులను కాపాడి రైతులకు మేలు చేయాలని వారు కోరినట్టు తెలిపారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకొని రుణమాఫీ జరిగేలా చూస్తానని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనే రామచందర్, రౌతు శ్రీనివాస్, జక్కాఅశోక్, సాంబయ్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.



చేతిపంపుల మరమ్మతులపై దృష్టి కేంద్రీకరించాలి

వరంగల్ డివిజన్ మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామాల్లో చేతిపంపుల మరమ్మతులపై దృష్టి కేంద్రీకరించాలని వరంగల్ డివిజన్ మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామాలలోని మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న మూడోరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేతిపంపులు మరమ్మతులకు గురైతే వెంటనే వాటిని మరమ్మత్తులు చేయించాలన్నారు. ప్రతిరోజు గ్రామాలలోని ప్రజలకు నల్లాల ద్వారా స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీలకు గురైతే వెంటనే వాటిని మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. అనంతరం మంచినీటి సహాయకులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ నర్సంపేట డివిజన్ ఇంట్రా డిఈఈ దేవేందర్ రెడ్డి, చెన్నారావుపేట మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, గ్రిడ్ ఏఈ వంశీ, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి 'బిల్లా' పరామర్శ

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని శివ రామ పురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నాగ పురి సోమయ్య పార్టీ మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ కుటుంబీకురాలు పోశాల శాంతమ్మ అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన బాషవేని పోషాలు

కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు (వెంకటాపూర్)

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భాషవేని పోషాలు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం చల్వాయిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రామ్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణల సమక్షంలో మంత్రి సీతక్క పోషాలుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య,ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షు అభ్యర్థి మారం సుమన్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, బానోత్ భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నోజు శ్రీను, బోయిని సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



మూతబడిన పాఠశాలల పాపం ఎవరిది

ఉపాధ్యాయుల అసమర్ధతా..
సమయ పాలన లేని విధులా..
పర్యవేక్షణలో అధికారుల జాప్యమా...?
అయిష్టతతో తల్లిదండ్రులు

నవతెలంగాణ-పర్వతగిరి

మారుమూల ప్రాంతాల్లో చదువులో వెనుకబాటు లేకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా అమలు చేసి నిర్మించిన ప్రభుత్వ బడులు ప్రతీ ఏటా వందల సంఖ్యలో మూతబడుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణాలు ఏమిటో అర్థం కాక ప్రజలు సతమతమవుతున్నారు. రాష్ట్రంలో అధిక శాతం నిరక్షరాస్యత గల మారుమూల ప్రాంతాలు, తండాల్లో విద్యార్థులు విద్యనభ్యసించడానికి ప్రభుత్వం పలు మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల భవిష్యత్‌కు పూలబాట వేయడానికి ప్రభుత్వ పాఠశాలలు నెలకొల్పింది. ప్రతీ ఏటా బడిబాట కార్యక్రమం ద్వారా బడీడు పిల్లలను బడిలో చేర్పించి విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంటే ఉపాధ్యాయులు తమ అసమర్ధతతో, విధుల్లో సమయపాలన పాటించకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ దెబ్బతింటుందనే భయంతో ప్రైవేటు బాట పడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఉపాధ్యాయుల అసమర్ధతా, సమయ పాలన పాటించకపోవడం, దీనికి తోడు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అయిష్టతతో తల్లిదండ్రులు విద్యార్థులను ప్రయివేటు పాఠశాలలకు పంపిస్తున్నామని, దీంతోనే పాఠశాలలు మూతబడుతున్నాయని తల్లిదండ్రులు బాహటంగానే చెబుతున్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో సుమారు 13పాఠశాలలు మూతబడ్డాయి. ఇందులో 12ప్రాథమిక పాఠశాలలు,1 ఉన్నత పాఠశాల నేటికీ తెరుచుకోవడానికి నోచుకోలేక పోతున్నాయి. అందులో ప్రధానంగా పీఎస్ చెరువు కొమ్ము తండా, పీఎస్ రావూరు, పీఎస్ భట్టు తండా, పీఎస్ గుగులోతు తండా, పీఎస్ సీత్యా తండాలో జీరోకు చేరుకున్నాయి. దీంతో మండల విద్యాశాఖ గత్యంతరం లేక సదరు ఉపాధ్యాయులను వేరొక పాఠశాలలకు డిప్యూటేషన్ మీద పంపించారని,



ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే మరో 7పాఠశాలలు పీ ఎస్ జగ్గు తండా,పీ ఎస్ గోరుగుట్ట తండా, పీఎస్ హరిజనవాడ (కొంకపాక),పీ ఎస్ ఈదుల గడ్డ తండా,పీ ఎస్ఏబి తండా, పీఎస్ చింతనెక్కొండ,పీ ఎస్ చాంప్లా తండాలలో ఉన్న పాఠశాలలు ఇదివరకే మూతబడ్డాయని, ప్రభుత్వం వాటిని తెరిపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, కొత్తగా డిఎస్సీ రాసిన, రాయబోయే నిరుద్యోగులు కోరుతున్నారు. దీంతో నిరుద్యోగులకు నియామకాలు జరగాలంటే ఇలాంటి పాఠశాలలు మళ్లీ పున ప్రారంభిస్తే కొంతవరకు ఉపాధ్యాయ నియామకాలకు అవకాశం ఉంటుందని బీఈడి, డిఈడి విద్యార్థులు అంటున్నారు.

ఉపాధ్యాయులను అదే పాఠశాలకు పంపిస్తాం

ఈ విషయంపై మండల విద్యా శాఖ అధికారి గాయపు లింగారెడ్డిని 'నవతెలంగాణ' వివరణ కోరగా రాబోయే విద్యా సంవత్సరానికి గాను మూతబడిన పాఠశాలలను పున ప్రారంభించి సదరు ఉపాధ్యాయులను అదే పాఠశాలకు పంపిస్తామని, విద్యార్థుల సంఖ్యను (టార్గెట్‌వారీగా) పెంచుకోవడానికి ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు.

గాయపు లింగారెడ్డి (మండల విద్యాశాఖ అధికారి)

టెక్నాలజీతో విద్యార్థులు ముందుకు సాగాలి

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక టెక్నాలజీ విద్యార్థులు ముందుకు సాగాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10కంప్యూటర్లతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్‌తో కలిసి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజుల్లో టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధి చెందిందని, అందుకు తగ్గట్టుగా విద్యార్థులకు ప్రభుత్వం చేయూతందిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం మరియు మండల అధికార యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ శుక్రవారం మండలంలోని



చాల్వాయిలోని ట్రైనింగ్ సెంటర్లో ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో 25రోజుల కుట్టు మిషన్ శిక్షణ, ఉత్పత్తి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్‌రావుతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మహర్నిశలు కృషి చేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు.

ములుగు పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్

నవతెలంగాణ-ములుగు

పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం విద్యార్థులకు ఓపెన్‌హౌస్ నిర్వహించి, పోలీసు వ్యవస్థ పనితీరును, సమాజంలో బాల బాలికలు ఆడపిల్లలు పాటించాల్సిన జాగ్రత్తలను స్వయంగా ఎస్పీ డాక్టర్ శబరిష్ వివరించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమన్ని నిర్వహించారు. ములుగు టౌన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు దాదాపు 350మంది ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిష్ణాతులైన అర్మడ్ ఫోర్స్ అధికారులు సిబ్బంది స్వయంగా పిల్లలకు అన్ని రకాల ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి, సైబర్ నేరాల గురించి వివరించారు. పోలీసులు రోజు వారి ఉపయోగిస్తున్న ఆయుధాలైన ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, కార్బన్, 9ఎంఎం పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్స్ తదితర విభాగాల వారీగా స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా..



దేశ భవిష్యత్తుకే పట్టుకొమ్మలాంటి విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పనితీరు..ప్రజల భద్రతకై పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను వివరించడంలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ రవీందర్, ములుగు సీఐ శంకర్, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ హోంగార్డ్స్ తిరుపతిరెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్‌రావు ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో అధికారుల రాత్రి బస

విద్యార్థులతో కలసి రాత్రి భోజనం, ఉదయం అల్పాహారం

వసతి గృహాల్లో అత్యవసర మరమ్మత్తుల వివరాల సేకరణ

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని 31వసతి గృహాలను గురువారం అధికారులు తనిఖీ చేసి, రాత్రి బస చేశారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. శుక్రవారం తెలిపారు. గురువారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎంపిఓలు, ఇతర అధికారులు మొత్తం 31మంది అధికారులను వసతి గృహాలను తనిఖీ చేసి రాత్రి బస చేసి, విద్యార్థులతో కలసి రాత్రి భోజనం, ఉదయం అల్పాహారం చేసి, వసతి గృహాల్లో అవసరమైన, అత్యవసర మరమ్మత్తులు వివరాల సేకరణ చేయాలని సూచించినట్టు తెలిపారు.ఈ క్రమంలో బస చేసిన అధికారులు విద్యార్థుల స్టడీ అవర్స్ గమనించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో అధికారులు భేటీ అయ్యారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు. అన్ని తరగతి



గదులను, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలన జరిపారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి వసతి గృహాల్లో నిద్రించారు. వసతి గృహాల్లో అవసరమైన అత్యవసర మరమ్మత్తులు, అలాగే తాగునీరు సమస్యలు, వసతి గృహాల్లో అధికారులు సేకరించిన సమస్యలపై పూర్తి వివరాలతో శనివారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు.

అంగన్‌వాడీల ఆందోళన తాత్కాలిక వాయిదా

నవతెలంగాణ-ములుగు

విధి విధానాలు విడుదల చేయకుండా క్రెచ్ సెంటర్లను ములుగు జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ప్రారంభించాలనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని గత ఎనిమిది రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న ఆందోళన పోరాటాలను జాయింట్ డైరెక్టర్ ఆకేశ్వరరావు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, డి డబ్ల్యుఓ శిరీష హామీ మేరకు తాత్కాలిక వాయిదా వేస్తున్నట్టు సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాతూ జాయింట్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ లతో చర్చల సందర్భంగా వారు ఇరువురు క్రెచ్ సెంటర్లకు విధి విధానాలు వచ్చిన తర్వాతనే ప్రారంభిస్తాము అని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాము. క్రెచ్ సెంటర్లలో అంగన్వాడీలకు అదనపు బాధ్యత ఇస్తే అదనపు వేతనం ఇవ్వాలని అదేవిధంగా మరొక వర్కర్ ను కేటాయించాలని కలెక్టర్కు విన్నవించారు. ఈ విషయాన్ని గైడెన్స్ లలో చేర్చే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తానని కలెక్టర్ చెప్పారు. రాబోయే కాలంలో అంగన్వాడీలకు నష్టం కలిగించే ఏ నిర్ణయాలు తీసుకున్న ఆందోళన పోరాటం చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో సత్సంబంధాన్ని కలిగి ఉండాలి

నెలవారి నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ డాక్టర్ శబరిష్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగతనాలు ఆర్థిక నేరా లలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలని ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరిగినదని ఇప్పటికే జిల్లా ప్రారంభం నుండి చివర సరిహద్దు వరకు నలుమూలలా కవర్ చేస్తూ 370 సీసీటీవీ కెమెరాలను అమర్చగలిగామని తెలిపారు. గ్రామస్థాయిలో మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేసే దిశగా సన్నాహాలు చేయాలని అధికారులకు తెలిపారు. ప్రజావాణిలో, గ్రామ సభలలో పోలీస్ శాఖకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విని వాటి పరిష్కార దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు.గంజాయి తరలించిన అమ్మిన వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని గంజాయి తరలించే లేదా అమ్మే వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేసామని పట్టుబడిన వారిపై నార్కోటిక్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం , డీఎస్పీ రవీందర్, డిఎస్పి డిసిఆర్బి రాములు,సీఐలు శంకర్, రవీందర్, శ్రీనివాస్, కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీకాంత్‌రెడ్డి, తాజుద్దీన్, టీవీ సూరి, హరీష్, కృష్ణప్రసాద్, జగదీష్ పాల్గొన్నారు.



ప్రజలకు రక్షణగా ఏటూరునాగారం పోలీసులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ప్రజలకు రక్షణగా పోలీసుల సేవలను ముమ్మరం చేసినట్లు సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజురుద్దీన్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాలను పురస్కరించుకొని సిఐ,ఎస్ఐలు శుక్రవారం మండలంలోని రొయ్యూరు గ్రామంలో ప్రజలతో మమేకమై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో గ్రామ సమస్యలపై చర్చించారు. అందులో ఒక వికలాంగుడిని గమనించిన పోలీస్ అధికారులు అతనికి వీల్‌చైర్‌ని అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు సైడ్ కాలువల పరిస్థితిని వివరించగా గ్రామంలో పంచాయతీ ఎన్నికల తర్వాత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వద్ధాప్యంలో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయకుండా కుటుంబాలు వారి బాగోగులు చూసుకోవాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ వరకు విచక్షణతో కూడిన మొబైల్ వాడకంపై అవగాహన కల్పించారు. డిగ్రీ విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక. అధ్యాపకులు పోలీస్ అధికారులు సిబ్బంది విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.



'జన్ను రవి'కి కేవీపీఎస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-ములుగు

కుల వివక్షత పోరాట సంఘం ములుగు జిల్లా నాయ కులు జన్ను దేవేందర్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా రెండోసారి ఏకగ్రీ వంగా ఎన్నికైన జన్ను రవిని కేవీపీఎస్ నాయకులు పూలగుచ్ఛమిచ్చి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ములుగు జిల్లా నాయకులు తొప్పెట్ల రాజేందర్,జన్ను రఘు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ప్రాంగణం ధ్వంసం

పోలీసులకు విచారణ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అలంకానిపేట గ్రామంలో బతుకమ్మ విగ్రహం ధ్వంసం చేసేందుకు గుర్తు తెలియని వ్యక్తులు యత్నించారంటూ గ్రామ మాజీ సర్పంచి మాధాసు అనంతలక్ష్మి రవి, మాజీ వైస్ ఎంపీపీ కర్పూరం శ్రీనివాస్లు గ్రామస్తులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయంలో 2017 సంవత్సరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహ ధ్వంసానికి యత్నించి శిలాఫలకం పగలగొట్టరన్నారు. బతుకమ్మ ప్రాంగణం వద్ద పోలీసు విచారణ చేపట్టారు. దురంహంకార చర్యకు పాల్పడిన వ్యక్తులను శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అప్పల్ రావుపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మాజీ ఉప సర్పంచ్ ఊడుగుల అశోక్ పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదన్నారు. లబ్ధిదారులు ఎలికట్టె అశ్విని శ్రీనివాస్, నలిమెల వనమ్మలకు చెక్కులు అందుకున్నారు. కార్యక్రమంలో యాసం హరికష్ణ, యాకూబ్, బీరం రమేష్, కదిరె సురేష్, క్రాంతి, ఆడేపు శ్రీనివాస్, యాకయ్య కుమార్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారుల ఫోరం జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా యాదగిరి

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన నర్మెట్ట యాదగిరిని నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్‌లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కమిటీ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

జీడికల్ దేవాలయం ఆదాయం రూ.2.83 లక్షలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని జీడికల్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం కు 2లక్షల83వేల రూపాయల ఆదాయం వచ్చిందని ఈఓ వంశీ తెలిపారు. శుక్రవారం ఆలయం ఆవరణలో నిర్వహించిన వివిధ పనుల ద్వారా హుండీ ద్వారా 88,365 రూపాయలు, లడ్డూ, పులిహోరా వేలం పాట ద్వారా 1,85 000వేల రూపాయలు, ఆరు వందల గజాల స్థలం లీజు ద్వారా నెలకు పదివేల రూపాయల ఆదాయం సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి, అర్చకులు, సిబ్బంది భరత్, మల్లేశం, రాజేందర్ రెడ్డి, రమేష్ ,లక్ష్మీ కాంత్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్య, వైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా స్రవంతి

పాలకుర్తి : ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా పాలకుర్తి గ్రామానికి చెందిన వనిత క్లబ్ ప్రతినిధి తమ్మి స్రవంతి నియామకం అయ్యారు. ఈనెల 27న జనగామలో జరిగే ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ప్రమాణ స్వీకారం చేస్తారని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం బాధ్యులు తెలిపిపారు. స్రవంతి నియామకం పట్ల తమ్మి రాంబాబు, చీదర జగదీష్, బోనగిరి కష్ణమూర్తి, బజ్జూరి వేణుగోపాల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి







నవతెలంగాణ-జఫర్‌గఢ్

విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ని తాసిల్దార్ ఎదుట ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శంకరయ్యకు అందజేశారు. వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే లను నియోజక వర్గ ఇంచార్జీలను తిరగనివ్వం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ 8300కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటం ఆడుతోందన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అద్దెభవనాల్లో ఉన్న గురుకుల పాఠశాలలకు స్వంతభవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారం చూపకుండా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే లను నియోజక వర్గ ఇంచర్జిలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటి విద్యాశాఖ మంత్రిని నియమించలేదని మండి పడ్డారు. విద్యారంగంపై కనీస అవగాహన లేదన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే ప్రజలు తగిన బుద్ది చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నల్ల తీగల శ్రీకాంత్,అభి,సాంబరాజు,రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లలో ఉన్న 8300కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటం ఆడుతోందని అన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కార్యాలయం వద్దఆందోళన వ్యక్తం చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్,నిఖిల్, శ్రీధర్, ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ ఘనపూర్ : విద్యార్థుల పెండింగ్ ఉపకార వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఆసంఘ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బకాయిలో ఉన్న విద్యార్థి ఉపకార వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నియోజకవర్గ కేంద్రంతో పాటుగా రఘునాథపల్లి , చిల్పూర్ మండలంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయా తహశీల్దార్లకు అందజేశారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న, రఘునాథ పల్లి మండల కార్యదర్శి పొదల లవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన ఐదేండ్లుగా రూ. 8300కోట్ల విద్యార్థుల స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. చదువు పూర్తిచేసిన విద్యార్థులకు ఉన్నత చదువులకోసం సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరపున నిలిచిన విద్యార్థి ప్రోత్సాహకాలు రాలేదని విద్యార్థులను తిప్పలుపెట్టడం సరికాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం, అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల సంక్షేమం కోరిన వారే అయితే ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఫీజులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఫీజుల దోపిడీని అరికట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కందుకూరి వంశీ తేజ, గొడుగు రమేష్, అక్షిత్, కనక రాజు,రవి, కిరణ్, శ్వేత, అశ్విని, నరేందర్, కళ్యాణి, రవళి తదితరులు ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి గ్రామ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కిష్టయ్య, డైరెక్టర్ లు మోహన్, శ్రీలతరాజారవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఉపేందర్, బిట్ల బాబు, నాగరాజు, నాగేందర్, అశోక్, రాజు, రమేష్, మాజీ సర్పంచ్ లు గణపతి, శ్రీపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు భిక్షపతి, వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన హోంగార్డు గౌస్ పదిరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా 1992-93లో10వ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వపు విద్యార్థులు ఆ కుటుంబానికి రూ.75 వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ : ఎంపీడీవో

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఎంపీడీవో విజయశ్రీ పేర్కొన్నారు. మండలంలోని ఇప్పగూడెం లో ఏర్పాటు చేసిన వనసర్సరీ, పల్లె వనాలను శుక్రవారం మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీలో పెంచుతున్న మొక్కలపై శ్రద్ధ చూపాలన్నారు. ఏడో విడుత నర్సరీలో మొక్కలు పెరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ మంథపురం కవిత ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏవైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



డివిజన్ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి, మాజీ ఎంపిటిసి గన్ను నర్సింహులు జిల్లా ఆర్య వైశ్య మహాసభ నూతన కమిటీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈమేరకు స్థానిక ఆర్య వైశ్యులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులకు శుక్రవారం ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా కేంద్రంలోని ఉషోదయ కన్వెన్షన్ హాల్ నందు ఆదివారం ఆర్యవైశ్య జిల్లా నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కారు, టాటా ఏస్ ఢీకొని నలుగురికి గాయాలు

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని వావిలాల గ్రామ సమీపంలో గల సబ్ స్టేషన్ వద్ద ఉన్న మూలమలుపు మృత్యువుకు నిలయంగా మారింది. రెండు నెలల వ్యవధిలోనే మూడు ప్రమాదాలు జరగడంతో స్థానికులు ఆందోళన చెందుచున్నారు. రెండునెలల క్రితం అదే మూలములకు వద్ద లారీ బస్సు ఢీకొనడంతో బస్సులు ప్రయాణిస్తున్న ముగ్గురు మృత్యువాత పడ్డ ఘటన మరువకముందే పశువులలో వస్తున్న డీసీఎం బోల్తా పడి 13 పశువులు మృతి చెందాయి. అదే మూలమలకు వద్ద శుక్రవారం తొర్రూరు నుండి వస్తున్న కారు, పాలకుర్తి నుండి వస్తున్న టాటా ఎస్ ఒకదాని ఒకటి ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురితో పాటు టాటాఎస్ డ్రైవర్లకు తీవ్రంగా గాయాలయ్యాయి. కారులో ఇరుక్కుపోయిన వ్యక్తిని స్థానికులు బయటకు తీసి ఆటోలో మెరుగైన వైద్యం కోసం తరలించారు. 108 కి సమాచారం ఇచ్చినప్పటికీ అందుబాటులో లేకపోవడంతో క్షతగాత్రులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిత్యం మూలమలుపు వద్ద జరుగుచున్న ప్రమాదాలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించారు. మూలమలుపుల వద్ద ప్రమాదాలను నివారించేందుకు పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం.లింగారెడ్డిలు మాంగళ్య షాపింగ్ మాల్ సహకారంతో భారీ కేట్స్ ను ఏర్పాటు చేశారు.

ప్రమాదం జరిగిన సంఘటన పై పోలీసులను వివరణ కోరగా ప్రమాదం జరిగింది వాస్తవమేమని బాధితుల నుండి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. తొర్రూరు నుండి పాలకుర్తి జనగామ వరకు నిత్యం రద్దీగా ఉంటుందని, మూలమలకు వద్ద అనేక ప్రమాదాలు జరగడంతో ప్రజలు మృత్యువాత అడుగుతున్నారని, ప్రమాదాలను నివారించేందుకు మూలమలకుల వద్ద రోడ్లను విస్తరింప చేసేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన సంపంగి నరసింహ ఇటీవల మృతి చెందడంతో మృతుడి కుటుంబానికి శుక్రవారం ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశామని ఆత్మీయ స్వచ్ఛంద సేవ సంస్థ బాధ్యులు బిర్రు సోమేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్కు కేశవరావు, ఏదునూరి మదర్, అనుముల మహేందర్, అనంతుల పురుషోత్తం, తోడుసు మల్లేష్ , బిర్రు వెంకటేశ్వర్లు, జక్కుల రాజు, యార రాజు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మైనారిటీ గురుకుల బాలికల కళాశాల ఘనపూర్ (స్టేషన్) లో ఔట్సోర్సింగ్ పద్ధతిన ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 30వతేదీ సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.రవీందర్ శుక్రవారం తెలిపారు. సంబంధిత ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో 50శాతం మార్కులతో పీజీపూర్తిచేసి, బిఇడ్ అర్హత కలిగి, 44 ఏళ్లలోపు ఉండి, బోధనలో మూడేళ్ల అనుభవం కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జనగామ జిల్లాకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయములో సంప్రదించాలన్నారు. వివరాలకు 9951933034, 90596797 93లను సంప్రదించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి 35 మంది బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శనివారం అక్టోబర్ 26, 2024

సంక్షిప్త వార్తలు...

మానుకోట అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మురళీ నాయక్

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామరాజు శాంతన్

నవతెలంగాణ-మహబూబాబాద్



మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మురళీనాయక్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. శుక్రవారంనాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మురళీ నాయక్ కు ముఖ్య మంత్రితో దిగిన చిత్రపఠాన్ని బహుకరించారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ కొద్దిరోజులుగా హైద్రాబాద్‌లో మకాం వేసి ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి నియోజకవర్గంలోని సమస్యపై చర్చించామన్నారు. రానున్న రోజుల్లో మానుకోటలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు ప్రజలం దరికీ మౌళిక వసతుల కల్పనతో పాటు మానుకోట సుందరీకరణకు అడు గులు పడబోతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో మానుకోట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివ ద్ధి చెంది తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందనడంలో ఏలాంటి సందేహంలేదన్నారు. అందరికోసం శ్రమిస్తున్న మురళీ నాయక్ కు పార్టీ కార్యకర్తలు, ప్రజల అండదండలు వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు ఘనపురపు అంజయ్య, పదవ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎల్దండి వెంకట్ రెడ్డి, యువ నాయకులు కొండి సాయికిరణ్ నేత, సిరిపురం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు

నవతెలంగాణ-మహబూబాబాద్



కళాకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి మానుకోట జిల్లా కార్యదర్శి నక్క సైదులు పిలుపునిచ్చారు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సంఘం సమావేశం నూనె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కళలను నమ్ముకుని జీవిస్తున్న వ త్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంస్కృతిక రం గంలో ప్రజలను చైతన్యవంతం చేయడంలో పీఎన్ఎం కళాకారులు ఎంతో క షి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వయసుతో నిమిత్తం లేకుండా కళాకారులకు పెన్షన్లు, ఇండ్లు ఇండ్ల స్థలాలు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూనె శ్రీనివాస్ మాంకాల రాజు, మాంకాల హరిత, మత్స వెంకన్న, అచ్చ నాగేష్ శేఖర్ దగ్గుపాటి ఎల్లమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల కోసమే జమిలీ ఎన్నికల పాట

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

నవతెలంగాణ -మహబూబాబాద్



పెట్టుబడిదారుల కోసమే మోడీ నోట జమిలి ఎన్నికల పాట వినిపిస్తుందని, భవిష్యత్తు కమ్యూనిస్టు లదే అని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి అని సీపీఐ ఆవిర్భావించి వందేళ్ళ పూర్తి కావస్తున్న సందర్భంగా ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కోరారు. శుక్రవారం పార్టీ మహబూ బాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం వరిపెల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ వంద సంవత్సరాల ఘన చరిత్ర గలగిన పార్టీ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే అన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పేద ప్రజల కోసం పోరాడుతుందన్నారు. వెనిజులా, శ్రీలంకలో మాదిరిగా భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తథ్యమని చెప్పారు. రానున్న రోజుల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెపు తారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సత్తా చాటాలని కార్యకర్తల్లో జోష్ నింపారు. స్థానిక సంస్థల్లో సిపిఐ అభ్యర్థులకు అవకాశం ఇచ్చేందుకు ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ సమా వేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, వరిపెల్లి వెంకన్న, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండా సందీప్, వీరవెల్లి రవి పాల్గొన్నారు.

జర్నలిస్టుల కల నెరవేరబోతోంది

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జర్నలిస్టుల కల నెరవేరబోతుందని టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు గాడి పెల్లి మధు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియా అకాడమీ చైర్మేన్ శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు గాడిపెల్లి మదు జర్నలిస్ట్ ఇంటి స్థలాల దరకాస్తూ స్వీకరణ పత్రాన్ని జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ కార్యదర్శి సామంతుల శ్యామ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సం క్షేమం దిశగా అడుగులు వేయలేదని, మొట్టమొదటిసారిగా మీడియా అకా డమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కమి టీ జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం దరఖాస్తు స్వీకరణ పత్రాన్ని విడుదల చే శారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ యూనియన్లకు అతీతంగా ఇంటి స్థ లాల కోసం అప్లికేషన్ ఫిలప్ చేసి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీకి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యామల శ్రీనివాస్, తెంజు అధ్యక్షులు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ రిపోర్టర్ సర్వేశ్వరరావు ,సనిగల లక్ష్మన్,మెండ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు

నవతెలంగాణ-గూడూరు

పీఆర్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో ఖమ్మం వరంగల్ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు కార్యక్రమం శుక్రవారం చేపట్టారు టిటిడబ్లుఆర్ఎస్ దామరవంచ, ప్రభుత్వ జూనియర్ కళాశాల , ఏ హెచ్ ఎస్ బాలికల. ఏ హెచ్ ఎస్ బాలుర కస్తూర్బా గాంధీ పాఠశాల,ట్రైబల్ వెలేఫేర్ సీతా నాగారం పాఠశాల,ఓటు హక్కు నమోదు కార్యక్రమం చేశారు. పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి పాలొని మాట్లాడారు. కస్తూరిబా పాఠశాలల ఉపాధ్యాయినీలకు 12 నెలల వేతనాలు ఇప్పించడంలోనూ, పిఆర్సి వర్తింప చేయడంలోనూ, మహిళా ఉపాధ్యాయునిలకు 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్లను ఇప్పించడంలోనూ సంఘం కృషి ఉందన్నారు. మినిమం టైం స్కేల్ ను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. గురుకుల హాస్టల్స్‌లో కేర్ టేకర్లను, హాస్టల్ వార్డెన్లను నియమించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పిఆర్టియు అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సొనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, రాష్ట్ర బాధ్యులు లక్ష పతి, చింత బాలయ్య, నమ్మల్ వార్, పోనక విజయ్ కుమార్ లు జిల్లా బాధ్యులు ఊక లక్ష్మయ్య, తొగరు కమలాకర్ రెడ్డి, బాలమురళీధర్, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ సునీత, మండల బాధ్యులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తొర్రూరు సహకారంతో హన్మకొండ శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషలిటీ కంటి హాస్పిటల్స్ వారిచే ఈనెల 27న స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఉచిత కంటి పరీక్ష శిబరం నిర్వహించనున్నట్లు సంఘం శుక్రవారం తెలిపింది. ఉద యం 10 గంటల నుండి ఒంటిగంట వరకు పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచిత రవాణా, వసతి, భోజనం, సౌకర్యం కల్పించబడుతుందని సంఘం పేర్కొంది. ఈ హెచ్ ఎస్, ఆరోగ్య భద్రత, జె హెచ్ఎస్ ,టిఎస్ జెన్కో, ఎఫ్సీఐ, సింగరేణి, ఆరోగ్యశ్రీ అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలతో అనుసంధానమైనదని సంఘం తెలిపింది. పూర్తి వివరాల కోసం 9133900097, 913390098 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ వాట్సప్ గ్రూపుల ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

చిల్లర రాజకీయాలు చేయడానికి రాలే

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు





తాము చిల్లర రాజకీయాలు చేయడానికి రాలేదని పాలకుర్తి ప్రజలకు అండగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను సీఆర్ ఆర్ నిధుల నుండి రూ.22 కోట్లు, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టిఎఫ్ సి డి నిధుల నుండి రూ.5కోట్లు మంజూరు అయినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో నియోజకవర్గానికి అవసరమైన నిధులు మంజూరి చేయించి అన్ని రంగాలలో అభివ ద్ధి చేస్తామని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, ఆ నాయకులే నేడు అబివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హనుమండ్ల తిరుపతి రెడ్డికి అవకాశం కల్పించారని, కృతజ్ఞతలు తెలిపా రు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, రూరల్ డెవలప్మెంట్ కమిషన్ సభ్యులు లింగాల వెంకట నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు అధైర్య పడకండి

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి పరిష్కరించే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యేను తొర్రూరులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో పలువురు కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు రెండవ పిఆర్సికి అనుగుణంగా జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత అంశాన్ని కూడా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అమలు చేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ల డిమాండ్లు మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.35000 చెల్లించాలని, అర్హత గల ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పిస్తూ మండల పరిధిలో బదిలీలు కల్పించాలన్నారు. ఉద్యోగ సమయంలో మరణించిన వారికి రూ.10లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, గత ప్రభుత్వంలో పని చేసి కోల్పోయిన 31 నెలల జీతాలను వెంటనే తిరిగి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఫీల్డ్ అసిస్టెంట్లు గూడెల్లి యాకయ్య, బండి దేవేందర్, కందిక కుమారస్వామి, గట్టి గొర్ల సతీష్, ధర్మారపు క ష?ంరాజు, సుధాకర్, సమ్మయ్య,ఠాగూర్, సిహెచ్ కవిత,జి రజిత, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలి

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నవతెలంగాణ - కురవి

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ పది సంవత్సరాలు నాతోపాటు కష్టపడ్డ పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాబోవు ఎన్నికలను ఎదుర్కొనుటకు ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించాలి అని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ గ హాలను మంజూరు చేయిస్తామని అన్నారు. రెండవ దప అర్హులైన ప్రతి కార్యకర్తకు ఇందిరమ్మ గ హాలు ఇస్తామన్నారు. ఇందిరమ్మ గృహాల్లో అవినీతి జరగకుండా ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, అంబాటి వీరభద్రం కొర్ని రవీందర్ రెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి బండి లక్ష్మారెడ్డి, బండి శ్రీనివాస్, గొల్లపల్లి రజనీకాంత్ ఎన్ రాజేందర్, వద్దుల సురేందర్ రెడ్డి ఎర్ర నాగేశ్వరావు బెడద వీరన్న కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుతరాల వీరన్న, లక్ష్మణ్ నాయక్, కాని గంటి వీరన్న బూర్గుల కృష్ణ, ఆనందం తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నవతెలంగాణ- కురవి

మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం హాల్‌లో కళ్యాణలక్ష్మి చెక్కులను తాసిల్దార్ సునీల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ శుక్రవారం 39మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుకుంటూ వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులలో కూరుకుపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అప్పుల నుండి కోరుకుంటూ ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్ర మాలు చేపట్టుకుంటూ వస్తుందన్నారు. జనవరి మాసం నాటికి ప్రభుత్వ చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యంతో పాటు పలు రకాల నిత్యావసరాల సరు కులను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అంబాటి వీరభద్రం, ఎంపీడీవో కే వీరబాబు, కొర్ని రవీందర్‌రెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి,బండి లక్ష్మారెడ్డి, బండి శ్రీనివాస్, ఎన్ రాజేందర్, కాలం రవీందర్ రెడ్డి గొల్లపల్లి రజనీకాంత్, వృద్దుల సురేందర్‌రెడ్డి, ఎర్ర నాగేశ్వరరావు, బాలగాని శ్రీనివాస్, బెడద వీరన్న, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తరాల వీరన్న, లక్ష్మణ్‌నాయక్, కానుగంటి వీరన్న, బూర్గుల కృష్ణ, కామెంట్ల ఆనందం, బండారి రమేష, భూక్య రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఆదివాసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో నాయక పోడు సేవా సంఘం ఆధ్వర్యంలో గుంటి రమేష్ అధ్యక్షతన జరిగిన కొమరం భీమ్ 84 వ వర్ధంతి సందర్భంగా అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్, భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిని, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ బిముని పోచయ్య మాట్లాడారు. కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ పోరాట ఫలితంగా ఆ ప్రాంతంలో 60 లక్షల ఎకరాలు పంచబడ్డాయని, హక్కులు కల్పించారని అన్నారు. నేడు ఆయన ఆశయా తుంగలో తొక్కి నిజాం సర్కార్ కంటే దారుణంగా పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. ఆదివాసులకు ఇచ్చినటువంటి పోడు పట్టాలకు పంట రుణం ఇవ్వట్లేదన్నారుర. దీంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్లను ఆశ్రయించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. జిల్లాలో ఆదివాసులు ఎక్కువగా ఉన్నప్పటికీ కనీసం డిటిడిఓ ఆఫీసు లేకపోవడం దారుణమన్నారు. ఆదివాసుల అభివ ద్ధి కోసం ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయక పోడు లకు ఎస్టీ జాబితాలో ప్రత్యేక నెంబర్ కేటాయించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. ఎస్టీ రిజర్వేషన్ తొలగిస్తామని కొంతమంది రాజకీయ నాయకులు బెదిరించడం సరైంది కాదని, అన్నారు. ఆదివాసులకు మతం పేరిట ఎస్టీ స్టేటస్ ఇవ్వలేదని, అది తెగ పేరిట ఇచ్చారని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ నూతన అటవీ విధానం వెంటనే రద్దు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో అటవీ పట్టాలిస్తామని ఇచ్చిన హామీ మేరకు రూట్ మ్యాప్ ప్రకటించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎంతటి పోరాటాలు చేయడానికైనా ఆదివాసీలు వెనకాడరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు తరమ శ్రీను మేకల రాజు, నాయకపూర్ సేవా సంఘం నాయకులు తుడుం దెబ్బ నాయకులు గ్రామస్తులు ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.

లైంగిదాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి : చిల్డ్రన్స్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం

నవతెలంగాణ తొర్రూరు

దేశ వ్యాప్తంగా ఎక్కడో ఒకచోట బాలికలపై లైంగికదారుడలు జరగడం నిత్యకృత్యం అయ్యాయని, వీటికి వెంటనే చరమగీతం పాడాలని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నవారు ఏ స్థాయిలో ఉన్నా వారిని కఠినంగా శిక్షించాలని చిల్డ్రన్స్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జిల్లా ఇంచార్జ్, సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. డివిజన్ కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇప్పటికే సమాజంలో స్త్రీల శాతం తగ్గి, పురుషుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కొన్ని కులాలలో వరుడికి వధువు దొరకని పరిస్థితి ఉందన్నారు. ఆడ పిల్లల పుట్టుకకు ప్రతిబంధకంగా తయారైన సమస్య పరిష్కారానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

రైతు సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు పల్లెల పాపారావు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కెట్ దోపిడీని అరికట్టాలని, తడిసిన పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలను కొనాలని రైతులకు టార్పాలిన్లు ఉచితంగా సరఫరా చేయాలని, రెండు లక్షల రుణమాఫీని చేస్తూ తక్షణమే వడ్డీ లేకుండా కొత్త రుణాలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల నాయకుడు గౌస్, వెంకన్న. రమూర్తి, రామ నర్సయ్య. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండలంలోని గంగారం గ్రామ శివారులోని మానేరులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్ఐ అభినవ్ శుక్రవారం తెలిపారు. మతిచెందిన మహిళ వయస్సు సుమారుగా 45 సంవత్సరాలు ఉంటుందని, ఎవరైనా ఆచూకి తెలిస్తే 8712658117, 8712658113లో సమాచారం ఇవ్వాలని కోరారు.

నవంబర్ 3న సిపిఐ(ఎం) మండల మహాసభ

సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అశోక్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మండల సిపి ఐ (ఎం) పార్టీ మహాసభలు నవంబర్ 3వ తేదీ ఆదివారం రోజున ఉదయం 9గంటలకు గుర్తురు గ్రామంలో జరుగుతాయని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోకు, మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ లు శుక్రవారం తెలిపారు.ఈ మహాసభలకు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ , మరియు జిల్లా ముఖ్య నాయకత్వం హాజరవుతార నీ కావున పార్టీ సభ్యులందరూ సమయ పాలన పాటించి సకాలంలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలం కేంద్రానికి చెందిన దయ్యాల భాగ్య అంతర్జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికై ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నది. ఈ తరుణంలో బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ ను సంప్రదించగా కాంబోడియాలో నిర్వహించే త్రో బాల్ పోటీల్లో పాల్గొనడానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ దాతల సహకారంతో 32వేల రూపాయలను అందజేశారు. గూడూరు ఎంఈఓ జంజర్ల రవికుమార్ విచ్చేసి మాట్లాడుతూ భాగ్యకి ఉన్నత చదువుల కోసం తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ సభ్యులు గూడూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, పెండ్యాల కృష్ణ, సోమ రవి, జన్ను రాజమౌళి, సుమన్ టీవీ ఇన్చార్జి వెంకటేష్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదగిరి, అశోక్,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

నవతెలంగాణ-గణపురం

పోలీస్ స్టేషన్ ఆవరణలో గత కొన్ని నెలల పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విష జంతువులు సంచరిస్తున్నాయని స్థానిక ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. శుక్రవారం జెసిబి సహాయంతో ఆవరణ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి భూమిని చదును చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళీ స్థలం మొత్తంలో మొక్కలను నాటి సంరక్షిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది శ్రీధర్ రావు, నేతాజీ, హోంగార్డు బండి గోపి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మురళి నాయక్ పరామర్శ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కాడబోయిన కుమార్ (24) దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షుడు జెన్న రెడ్డి చందర్ రెడ్డి పాల్గొన్నారు.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, కొట్టం మహేందర్, చిన్నాల కట్టయ్య, బైరు అశోక్, గంజి శ్రీనివాస్ రెడ్డి, కొట్టం రాము, పరిపాటి రవి, వల్లముల మురళి, నారాయణ, చరణ్, అజయ్, పరశురాములు, సందీప్, పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన సంగెం ఉపేందర్ కుమారుడు సంగెం మణికంఠ, నీల రమేష్ కుమారుడు నీల అరుణ్ ఇటీవల కంబాలపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కత్తి క ష?,మల్కాపురి చిరంజీవి, ముదురు రాజాలు, కర్రె రమేష్, నీల కుమారస్వామి, రమేష్ ,గోపగాని యాదగిరి ,మండల మల్లేష్, హరి నాయక్, బండారి యుగంధర్,తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై విస్తృత ప్రచారం

కళాకారులచే ఆటపాటలతో అవగాహన

నవతెలంగాణ-తొర్రూరు

ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నియంత్రణ సాధ్యం చేస్తూనే నిర్మూలన చేసే దిశగా పనిచేయాలని, ఇది అంటూ వ్యాధి కాదు - అంటించుకునే వ్యాధి అని దీనిపై అవగాహన తోనే అంత మొందించడం సాధ్యం అవుతుందని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ - స్వచ్ఛంధ సంస్థ తొర్రూరు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అవగాహన కళాజాత నిర్వహించారు. స్పందన జానపద కళారంజని కళాకారులు, డిపో మేనేజర్ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్దేశించి సాక్స్ స్టేట్ రిసోర్స్ పర్సన్ స్వామి మాట్లాడుతూ.. హెచ్ఐవీ ఎయిడ్స్‌ను తరిమికొట్టడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది పని చేస్తుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, ఎవరైనా వివక్ష చూపితే చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఏదైనా సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1097కు ఫోన్ చేసి సలహాలు సూచనలు తీసుకోవచ్చన్నారు. సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్, బస్టాండ్ ఇంచార్జ్ కెవి రెడ్డి, మానిటరింగ్ అధికారి రాయిశెట్టి యాకేందర్, సంస్థ సిబ్బంది అవుట్ రిచ్ వర్కర్లు మంగళపెల్లి బాలాజీ, శ్రీనివాస్, శాంతమ్మ ప్రసాద్, అచ్చమ్మ, సౌందర్య కళాకారులు పోలేపాక రమేష్, వేంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.



ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు ముగిసిన విత్‌డ్రాలు

ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్

నవతెలంగాణ-తొర్రూరు

2024-26 చాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరు ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం విత్‌డ్రాలు ముగిశాయి. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూర్ ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ మాట్లాడారు. శుక్రవారంతో విత్ డ్రా సమయం ముగిస్తున్నందున కొంతమంది అభ్యర్థులు విత్డ్రా చేసుకున్నారని తెలిపారు. బరిలో ఉన్న వారిని ప్రకటించారు. అధ్యక్ష పదవికి మచ్చ సురేష్, బిజ్జాల అశోక్, ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హీరాధర్, చాకిలేల శోభన్ బాబు, కోశాధికారి గా చిదిరాల శ్రీనివాస్, వల్లపు మదులు పోటీ పడనున్నారని ఆయన తెలిపారు. ఈనెల 28న ఓటింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు అనుమాండ్ల మోహన్ రెడ్డి, మల్యాల వెంకటేశ్వరరావు, వనమాల నాగేశ్వరరావు, గోపాలపు నాగేశ్వరరావు, రేగురి నర్సయ్య, మన్నూరి ఉమా, సంఘటన సోమేశ్వరరావు, తోట శ్రీనివాస్, వ జి నే పల్లి అనిల్ కుమార్, గుండాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.